# మెడికల్ కళాశాలలో తరగతులు ప్రారంభించిన సీఎం కేసీఆర్

ఖమ్మంలో ప్రారంభ కార్యక్రమానికి హాజరైన మంత్రి పువ్వాడ, కలెక్టర్ విపి గౌతమ్



2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 16, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు

2వ పేజీలో...



# జమిలి లేనట్లేనా?

**నిర్ణీత సమయానికే ఎన్నికలా**

**పార్లమెంట్ ఎజెండాలో ఈ ప్రస్తావన లేదు**

**ఉభయ సభల్లో మొత్తం నాల్గుబిల్లులే**

**చివరి నిముషంలో ఏదైనా జరగవచ్చా**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

జమిలి వార్తలతో తెలంగాణా రాజకీయం తాత్కాలికంగా చల్లబడ్డ పరిస్థితిని మనమంతా చూస్తున్నాం. వారం రోజుల క్రితమైతే ప్రధానంగా అధికార బిఆర్ఎస్ శ్రేణుల హడావిడి అంతాఇంతా కాదు. ముఖ్యమంత్రి కెసిఆర్ అబ్యర్థుల ప్రకటన మరుక్షణం నుంచే నియోజకవర్గాల్లో సిట్టింగ్‌లు ప్రచార వేగాన్ని పెంచేశారు. ఒక రోజు గడిచిందో లేదో.,ఎక్కడి సామాన్లు అక్కడే సర్దేసి ఇళ్ళకే పరిమితమయ్యారు. ఎలాగూ నిర్ణీత సమయానికి ఎన్నికలు జరగవని, జమిలి తధ్యమంటూ రాష్ట్రస్థాయి నాయకత్వమే అనుమానించిన క్రమంలో పరిస్థితి ఇలా మారిందనేది బహిరంగ రహస్యమే. సిఎం స్థాయి వారికి కూడా ఈ విషయంలో స్పష్టత లేదు. “ఒకవేళ” జమిలి ఆలోచనతోనే తమ ఎంఎల్ఎ ల ప్రచారాన్ని తాత్కాలికంగా ఆపేసినట్లు క్యాడరే చెప్పుకున్నది. ఈ ఏడు డిశెంబర్‌లో జరగాల్సి న ఆరు.,అలానే వచ్చే ఏడాది ప్రధమ చతుర్థంలో పెట్టాల్సి న మరో

## పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే పథకం

# గృహలక్ష్మి



**గృహలక్ష్మి పథకం మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి పువ్వాడ**

**వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, మీ అందరికీ ఈ పథకంను అందించే బాధ్యత నాదే**

**రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకంను తీసుకొచ్చారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకం ఖమ్మం కార్పొరేషన్‌లోని 2,3,4,8,26వ డివిజన్లు, రఘునాధపాలెం మండలం బూడిదంపాడు, ఈర్లపుడి గ్రామాల లబ్ధిదారులకు శుక్రవారం ఖమ్మం భక్త రామదాస్ కళాక్షేత్రంలో ఖమ్మం నియోజకవర్గంలో మంజూరైన లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పత్రాలు అందజేసి పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

16లో..



**ఒక్క కుటుంబానికే..**

# మూడు ఇళ్ళా?

**గృహలక్ష్మీ పథకంలో ఏకపక్షంగా జాబితా**

**సర్పంచ్‌కు తెలియకుండానే ఇళ్ళ పంపిణీ**

**బూడిదంపాడులో రోడ్డెక్కిన నిరుపేద మహిళలు**

రఘునాథపాలెం, ప్రభాతవార్త

మండలంలోని బూడిదెంపాడు గ్రామంలో గృహలక్ష్మీ పథకానికి రాజకీయ రంగు పులుముకుంది. గ్రామానికి 47 ఇళ్లు మంజూరు కాగా వాటిలో నిరుపేదలకు చోటు లేకపోవడంపై దరఖాస్తుదారులు భగ్గుమన్నారు. ఒకే కుటుంబానికి మూడు ఇళ్లు కేటాయించి అర్హులైన వారికి మాత్రం అన్యాయం చేశారంటూ మహిళలు రోడ్డెక్కారు. ఖమ్మం - ఇల్లందు ప్రధాన రహదారిపై రాస్తారోకోకు దిగడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులకు కూడా సమాచారం లేకుండా అధికారపార్టీ నాయకులు తమ అనుచరులకే ఇళ్లు కేటాయించకున్నారంటూ మహిళలు వాపోయారు. గ్రామసభ నిర్వహించి తిరిగి

2వ పేజీలో...

**ఊరు పేరు లేకపోవడంతో ఐదుగురు టెట్ పరీక్ష విద్యార్థులపై**

# నిరాకరణ వేటు



2వ పేజీలో...

భద్రాచలం, ప్రభాతవార్త :

టెట్ పరీక్ష సెంటర్లో హాల్ టికెట్‌పై భద్రాచలం అనే ఊరు పేరు లేకపోవడంతో పరీక్ష రాయలేక భద్రాచలం నుండి ఐదుగురు విద్యార్థులు వెనుతిరిగారు. హాల్ టికెట్‌పై నన్నపనేని మోహన్ పాఠశాల కొత్రాజుల గుట్ట అని రాశారు కానీ భద్రాచలం అని రాయకపోవడంతో సెంటర్ ఎక్కడో అవగాహన లేక కొత్తగూడెంలోని అన్ని సెంటర్లు తిరిగి భద్రాచలం సెంటర్‌కు వచ్చేసరికి ఆలస్యం అవ్వడంతో పరీక్షకు అనుమతించలేదు. ఈ నేపథ్యంలో

**టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక**

# తనిఖీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:

శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల లక్ష్మీదేవిపల్లి మండలం కృష్ణవేణి జూనియర్ కళాశాలలో టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ అర్హతకు నిర్వహించిన టెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు చెప్పారు. జిల్లాలో పరీక్ష నిర్వహణకు 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొదటి పేపర్‌కు 8717, రెండో పేపర్‌కు 7307 మంది హాజరు కాగా 1410 మంది గైర్హాజరయినట్లు చెప్పారు. అలాగే రెండో పేపర్‌కు 6661 మంది హాజరుకావాల్సి ఉండగా 6131 మంది హాజరయ్యారని, 530 మంది గైర్హాజరయినట్లు చెప్పారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చెసినట్లు చెప్పారు. పరీక్ష సజావుగా, సక్రమంగా



2వ పేజీలో...

# జమిలి లేనట్లేనా?

(మొదటి పేజీ తరువాయి..)

ఆరు.,మొత్తం కలిపి 12 రాష్ట్రాలతో బాటు కేంద్ర ఎన్నికలను కూడా కలిపి మినీ జమిలి పేరుతో నిర్వహించాలనేది బిజెపి ఆలోచనగా ఈ నాటికీ అనుమానం ప్రచారంలో ఉన్నది. అందుకనే బిఆర్ఎస్ తమ ఖర్చుని ఆదా చేసుకునే ప్రయత్నం చేసింది. ఐతే ఈనెల 18 నుంచీ జరగాల్సిన ఉభయసభల ప్రత్యేక సమావేశాల్లో దీనిపై ఒక స్పష్టత వస్తుందని, రాష్ట్రమంత్రి కెటిఆర్ కూడా చెప్పినట్లు మొన్న వార్తలు గుప్పుమన్నాయి. వచ్చే నెల అక్టోబర్ 10 నాటికి నోటిఫికేషన్ రాకపోతే నాలుగైదు నెలలు ముందుకు పోతాయని కూడా ఆయన అన్నారని ప్రచారం జరిగితే, ఆ తరువాత దీన్ని పార్టీ ఖండించింది. సరే ఇవన్నీ ఎలా ఉన్నా.,ప్రస్తుతానికైతే ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ఎజెండా బయటకు వచ్చిన క్రమంలో.,అందులో ఈ ప్రస్తావన లేనందున, తెలంగాణాలో నిర్ణీత సమయానికే ఎన్నికలు జరుగుతాయనే వాదన తాజాగా తెరమీదికొచ్చింది.

**ఉభయ సభల్లో నాల్గు బిల్లులే ?**

కేంద్రం బుధవారం ముందస్తు ఎజెండా (టెంటెటివ్ లిస్ట్) ని విడుదల చేసింది. 18నుంచి 22 వరకూ జరగబోయే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల నేపధ్యంలో దేశ స్థాయిలో న్యాయవాదుల విధివిధానాలకు సంబంధించిన సవరణ బిల్లు-2023, ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లు-2023, ఈరెండూ లోక్‌సభలో చర్చకు పెడుతున్నట్లు చెప్పారు. ఇవి ఆగష్టు-3 వతేదీన రాజ్యసభ ఆమోదం పొందిన విషయం తెలిసిందే. ఇకపోతే రాజ్యసభ ముందుకు మరో రెండు బిల్లులు ప్రతిపాదించారు. పోస్టాఫీస్ బిల్లు-2023, జాతీయ ఎన్నికల ప్రధానాధికారులు, రాష్ట్ర అధికారుల నియామకాలు, వారి అధికారాల పరిమితులు, టెర్మ్‌ఆఫ్ ఆఫీస్ బిల్లు-2023, ఈ రెండూ ఉన్నాయి. అంటే లోక్‌సభలో రెండు, రాజ్యసభలో మరో రెండు.,మొత్తం కలిపి నాల్గు బిల్లులను మాత్రమే ఎజెండాలో తీసుకున్నారు. దీన్ని అధికారికంగానే ప్రకటించారు. కాగా.,జమిలీ ఎన్నికలు, అలానే చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లులు మాత్రం ప్రతిపాదించలేదు. దీన్నిబట్టి చూస్తే ఇదంతా ప్రచారమేనా లేక ముందస్తు ఎజెండాలో చూపించకుండా, చివరి నిముషంలో కేంద్ర ప్రభుత్వం బయటకు తీస్తుందా అనేది కూడా ఇంకా అనుమానంగానే ఉన్నది. రాష్ట్రస్థాయి ప్రధాన లీడర్లలోనే ఇది ఉంది. ఒకవేళ జమిలి లేకపోతే, నిర్ణీత సమయానికే ఎన్నికలు జరుగుతాయనేది దీన్నిబట్టి స్పష్టమవుతున్నది. ఏదైనా ఈనెల 22 వ తేదీనాటికి సస్పెన్స్ వీడిపోవచ్చు.

# మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభించిన సీఎం కేసీఆర్



ఖమ్మం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగానికి పెద్దపీట వేసి వైద్య విద్యలో సీఎం కేసీఆర్ నవశకానికి నాంది పలికారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలో 9నూతన వైద్య కళాశాలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. నూతన వైద్య కళాశాలల్లో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ఉండగా, ఖమ్మం వైద్య కళాశాల లెక్చరర్ హాల్ నుండి మంత్రి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఒకేరోజు 9ప్రభుత్వ నూతన మెడికల్ కళాశాలలో తరగతులు ప్రారంభించి ముఖ్యమంత్రి కేసీఆర్ తన మార్కును చూపించారన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నిర్మల, రాజన్న, సిరిసిల్ల, వికారాబాద్, జనగామ, కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మెడికల్ కళాశాలలో తరగతులను సీఎం కేసీఆర్ ప్రారంభించారని ఆయన అన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటుతో జిల్లాలో కలిగే ప్రయోజనాలను మెడికల్ కళాశాలలు అనుబంధంగా ఉండే హాస్పిటల్‌లో అందే వైద్య సేవలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. మెడికల్ కళాశాల భవనాలు నిర్మాణం కోసం ఇప్పటికే ప్రభుత్వం రూ. 166కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. పాత కలెక్టరేట్ పౌరసరఫరాలు, ఈవిఎం గోడౌన్, గిరిజనాభివృద్ధి , రోడ్డు భవనాల శాఖల భవనాలను రెన్నోవేషన్ చేపట్టి రూ. 8.5కోట్లతో పరిపాలన, లైబ్రరీ పరీక్షలు, టీచింగ్ హాల్‌లు, మ్యూజియం, బయోకెమిస్ట్రీ, క్లినికల్ ఫిజియాలజీ, హేమటాలజీ, అంపిబియా ల్యాబ్‌లు , డీసెక్షన్ హాల్, లెక్చరర్ హాల్‌లు, బయోకెమిస్ట్రీ, అనాటమి శాఖల అధికారులు, సిబ్బంది కార్యాలయం, బాలికల హాస్టళ్ళుగా అద్భుతంగా సకల సౌకర్యాలతో తీర్చిదిద్దామన్నారు. గతంలో రాష్ట్రంలో కేవలం 3మెడికల్ కాలేజీలు ఉంటే, నేడు తెలంగాణలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 26వైద్య కళాశాలలను సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఏటా 10వేల మంది విద్యార్థుల చదువులు సాగిస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ వైద్య రంగానికి వేదికగా నిలువనుందన్నారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ వైద్య కళాశాలలో సదుపాయాల కల్పన చేయడం జరిగిందని మంత్రి వివరించారు. విద్యార్థులు తమ కోర్స్‌ను పట్టుదల, అంకితభావంతో పూర్తి చేసి తల్లిదండ్రుల కల నెరవేర్చి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. వైద్యులను ప్రజలు దేవునితో పోలుస్తారని విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత బాధ్యతగా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వైద్య, విద్యలో చేరిన తొలి బ్యాచ్ విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ కళాశాల మంజూరు చేసి ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కి జిల్లా ప్రజల తరుపున మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్ రాజేశ్వరరావు, జిల్లా వైద్య, ఆరోగ్యఅధికారిణి డా॥ బి మాలతి, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా॥ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, కళాశాల ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, టీఎస్ఎంఐడిసీ ఇఇ ఉమామహేశ్వరరావు, డీఈ శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడేను సందర్శించిన జిల్లా ప్రోగ్రాం అధికారి డా.చైతన్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారి డా.చైతన్య శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇండ్లను సందర్శించి ఆయన ప్రజలతో మాట్లాడుతూ .. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత టైర్లు ఇంకుడు గుంతలు, వాడని కూలర్‌లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలోనే దోమలు లార్వా అభివృద్ధి చెంది దోమల వ్యాప్తి జరుగుతుందని, దోమల వల్ల జ్వరాలు సోకే అవకాశం ఉన్నందున ప్రజలు నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలని ఆయన అవగాహన కల్పించారు. ప్రజలు ఎవరికైనా జ్వరాలు, ఒల్లు నొప్పులతో బాధపడితే సమీప పీహెచ్‌సీకు వెళ్లి రక్తపరీక్షలు నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ దోమతెరలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి, సూపర్‌వైజర్‌లు హెల్త్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు, తదితరులు పాల్గొన్నారు.



**-లచ్చిగూడెం గ్రామంలో వైద్యశిబిరం**

దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో లచ్చిగూడెం గ్రామంలో శుక్రవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 40 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి నలుగురు జ్వరపీడితులను గుర్తించి రక్తపూతలను సేకరించారు. జ్వరం వచ్చిన వారికి ఆర్‌డీటీలు చేయగా నెగటివ్‌గా నిర్ధారణ అయినట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యసిబ్బంది సాగర్, చలపతి, పలువురు ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క కుటుంబానికే మూడు ఇళ్ళా?

(మొదటి పేజీ తరువాయి..)

అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కాగా నిరుపేద మహిళలు ఆందోళనకు గ్రామ పెద్దలు కూడా మద్దతు తెలిపారు. బూడిదెంపాడులో మహిళలు రాస్తారోకో విషయాన్ని తెలుసుకున్న రఘునాథపాలెం పోలీసులు అక్కడకు చేరుకొని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. పథకం అమలులో జరిగిన అవకతవకలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని కోరడంతో ఎట్టకేలకు మహిళలు తమ ఆందోళనను విరమించారు.

## ఊరు పేరు లేకపోవడంతో టెట్ పరీక్షలకు ఐదుగురు విద్యార్థులపై నిరాకరణ వేటు

హాల్ టికెట్‌పై భద్రాచలం ఊరుపేరు రాయకపోవడం వల్ల పరీక్ష రాయలేకపోయామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా భద్రాచలంలో మొత్తం ఏడు సెంటర్లలో టెట్ పరీక్షకు 1680 మంది విద్యార్థులు హాజరయ్యారు.

## టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంతంగా నిర్వహించుటలో భాగసామ్యములైన సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతంగా వ్రాయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో 37 కేంద్రాలలో పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మొదటి పేపర్ ఉదయం 9:30 నుంచి 12 గంటల వరకు, రెండో పేపర్ 2:30 నుంచి 5 గంటల వరకు నిర్వహించడం జరిగిందని చెప్పారు. మొదటి పేపర్‌కు 37 కేంద్రాలు, రెండో పేపర్‌కు 29 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థుల హాజరు వివరాలను చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.

## కేవలం రూ.5కోట్ల నిధుల మంజూరుకు పాలాభిషేకం చేయడం సిగ్గుచేటు

**-టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:





భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి రూ.5కోట్లు నిధులు ఇచ్చినందుకు కృతజ్ఞతగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేయడాన్ని భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ సిగ్గు చేటు చర్యగా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణం బిఆర్ఎస్ నాయకులు ప్రజల్ని మోసం చేయడంలో విభిన్న కోణాలు వెతుక్కుంటున్నట్లు వారి ప్రస్తుత పోకడలు అనిపిస్తున్నాయని, 2016 సంవత్సరంలో భద్రాచల పట్టణ సమగ్ర అభివృద్ధికి భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం అభివృద్ధికి రూ.100 కోట్లు వెంటనే మంజూరు చేస్తానని మాట ఇచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన మాట నిలబెట్టుకోలేని ఇటువంటి ముఖ్యమంత్రికి రూ.5కోట్లు అతి తక్కువ నిధులకు పాలాభిషేకం చేయడం అనేది నిజంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుల విధేయతకే వదిలేస్తున్నానని మండిపడ్డారు. 2022 సంవత్సరంలో భద్రాచలం గోదావరి వరదల వల్ల తీవ్ర భీభత్సానికి గురైన పరిస్థితుల్లో భద్రాచలం వచ్చి ప్రజల్ని మభ్య పెట్టడానికి రూ.1000 కోట్లు హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు ఈరోజుకి వారి హామీ గురించి గుర్తులేకపోవడం నిజంగా వారికి భద్రాచలం ప్రాంతం పట్ల ఇక్కడ ప్రజల పట్ల ఉన్న చులకన భావాన్ని వెన్నుతట్టి మనకి తెలుపుతుందని అన్నారు. ఇలాంటి విపరీతమైన పరిస్థితులను చూస్తూ కూడా భద్రాచల ప్రజల కష్టాలన్నీ చూస్తూ కూడా కనీసం కరకట్టల మరమ్మత్తులు కానీ, స్లూయిస్ మరమ్మత్తులు కానీ, కరకట్టల విస్తరణ పనులు గాని ఏ చిన్న పని కూడా మంజూరీ చేసుకోకుండా, కేవలం రూ.5కోట్ల చిన్న మురికి కాలువలు, సిసి రోడ్లు కోసం తెచ్చుకుని పాలాభిషేకం చేస్తున్నటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు దిగజారుడు రాజకీయాలకు ఇది నిదర్శనం అని తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సరెళ్ళ నరేష్, భోగాల శ్రీనివాస్‌రెడ్డి, ఎడారి ప్రదీప్, సరెళ్ళ వెంకటేష్, చింతరెల సుధీర్, రాసమల్ల రాము, బంధం శ్రీనివాస్ రెడ్డి, వసంతాల రాజేశ్వరి, పందాల సరిత పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఋణం తీర్చుకున్న కుమారులు

## - తల్లిదండ్రుల జ్ఞాపకార్థం

### దేవాలయ అభివృద్ధికి రూ. 10 లక్షల విరాళం

తల్లాడ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

బ్రతికున్న తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ఉండగా వారిని ఎడ్లకొట్టాల్లో ఉంచి నిర్లక్ష్యంగా వ్యవహరించే కుమారులు ఉన్న ఈ రోజుల్లో దానికి భిన్నంగా కుర్నవల్లిలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి నలుగురు కుమారులు రూ. 10 లక్షల విరాళాన్ని తల్లిదండ్రుల ఫొటో వద్ద ఉంచి ఆలయ నిర్వాహకులకు అందించిన ఘటన మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో అన్నెం పుల్లారెడ్డి,



సీతమ్మలు మృతిచెందగా వారి జ్ఞాపకార్థం వారి కుమారులు అన్నెం నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, కోటారెడ్డిలు శుక్రవారం వారి చిత్రపటం వద్ద రూ. 10 లక్షలు ఉంచి, దేవాలయంలో నిత్యం పూజలు చేసేందుకు ప్రతి నెలా వచ్చే డబ్బులను ఉపయోగించేటట్లు నిర్వాహకులకు అందజేశారు. తల్లిదండ్రులపై ఉన్న మమకారంతో వారి కుమారులు రూ. 10 లక్షలు ఆలయానికి విరాళం ఇచ్చి ఉదారతను చాటుకోవటంతో పాటు జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఋణం తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నెం వెంకటేశ్వరరెడ్డి, అన్నెం వెంకటరెడ్డి, శాకం రెడ్డి బుచ్చిరెడ్డి, కర్నాటి రామిరెడ్డి, బోడేపూడి పూర్ణచంద్రరావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతం లక్ష్మీనగరం గ్రామంలో శుక్రవారం ఉదయం దుమ్ముగూడెం ఎస్సై పడాల కేశవరావు ఆద్వర్యంలో పోలీసు సిబ్బంది అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇండ్లల్లో ఉన్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అసాంఘిక శక్తులు, కొత్తవ్యక్తులకు ఆశ్రయం ఇవ్వవద్దని, అనుమానితులు ఎవ్వరైనా సంచరిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు తెలిపారు. ఈ తనిఖీలలో హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ, కానిస్టేబుల్ హనుమంతరావు, పృద్వీ, పలువురు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్తు మార్గదర్శకాలపై అవగాహన



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిదిలోని రామచంద్రునిపేట,కొత్తపల్లి గ్రామాల్లో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు శుక్రవారం కెరీర్, గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. నిర్మాణ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ ఆదేశాల మేరకు విద్యార్థినిలకు భవిష్యత్తు మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. సీనియర్ ఆర్గనైజేషన్ కౌన్సిలర్ కలింగ మాట్లాడుతూ .. విద్యార్థినిలు విద్యపై పట్టు సాధించాలని, భవిష్యత్తుపై ఇప్పటినుండే మార్గదర్శకాలు నిర్దేశించుకోవాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కరదీపికలను విద్యార్దినిలకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం వీరమ్మ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మోడీ విధానాలకు గోరీ కడదాం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కేంద్రంలో మోడీ అవలంభిస్తున్న విధానాలకు గోరీ కడదామని సీపీయం పార్టీ జిల్లా నాయకులు మర్మం చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్‌లు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని ధర్మవరం, గంగోలు గ్రామాల్లో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 77వ వార్షికోత్సవ సభలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తుందని, అందుకు తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని వారు హెచ్చరించారు. మోడీ మతోన్మాద విధానాలకు తెలంగాణ ప్రజలు గోరీ కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకులు కారం బజార్, బిలపాటి రాజు, డేగల సుధాకర్, నాగేశ్వరరావు, వెంకటేష్, చెల్లమ్మ, తులసి, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ వచ్చిన రైతులకు రుణాలు అందజేత



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వచ్చిన రైతులకు తిరిగి రుణాలను సంఘం అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి చేతులమీదుగా మీదుగా శుక్రవారం రైతులకు చెక్కులను పంపినీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ .. రుణాలు పొందిన రైతులు చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ అవసరాలకు వినియోగించుకుని సకాలంలో రుణాలు చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో యు.ముత్తయ్య, డైరెక్టర్ యలమంచి శ్రీనుబాబు, సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాలకు అవకాశం ఇవ్వాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల వద్ద గోదావరి నదిపై సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నందున గణేష్ నిమజ్జనాలు నిర్వహించడానికి అనుమతులు లేవని భద్రాచలం గోదావరిలో నిమజ్జనాలు చేసుకోవాలని దుమ్ముగూడెం మండల అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేయడంతో టీడీపీ మండల అద్యక్షుడు కొమరం దామోదర్‌రావు ఆధ్వర్యంలో నిమజ్జనాలకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ భద్రాచలం ఆర్డీవో మంగీలాల్‌కు శుక్రవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. దుమ్ముగూడెం మండలంలోని సీతానగరం, గుబ్బలమంగీవాగు, తుమ్ముగూడెం గ్రామంలో గోదావరి నది వద్ద గణేష్ నిమజ్జనాలు నిర్వహించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సుదూర ప్రాంతం భద్రాచలం వెల్లడానికి ప్రజలకు అనేక అవస్థలు పడతారని, దుమ్ముగూడెం మండలంలోని సమీప గోదావరి వద్ద గణేష్ నిమజ్జనాలు జరుపుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లపురాజు, నీలాద్రివర్మ, రామచంద్రరాజు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు లారీ కింద పడి వ్యక్తి మృతి

దమ్మపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు లారీ కింద పడి ఓ వ్యక్తి మరణించిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సత్తుపల్లి మండలం రామానగరం గ్రామానికి చెందిన బెజవాడు రాము(30) మండల పరిధిలోని నాచారం గ్రామంలో క్లష్టర్ మిల్ వద్ద లారీ క్రింద బెల్టులు బిగిస్తుండగా ఒక్కసారిగా లారీ మీదకు రావడంతో రాము అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నాయి. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

తల్లాడ టౌన్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 8.00ల నుండి మధ్యాహ్నం గం. 2.00ల వరకు తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తల్లాడ విద్యుత్‌శాఖ ఎఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు కోటగిరి రంగారావు 12వ వర్ధంతి

తల్లాడ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



మండలంలో విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన కెఎస్ఎం విద్యాసంస్థల అధినేత దివంగత కోటగిరి రంగారావు 12వ వర్ధంతిని శనివారం నిర్వహించనున్నారు. 12 ఏళ్ళ క్రితం గుండెపోటుతో మృతిచెందిన రంగారావు అకాల మరణం అప్పట్లో మండల ప్రజలను క్రుంగదీసింది. ఆయన మరణించి 12 ఏళ్ళు కావస్తున్నా ప్రజల హృదయాల్లో నేటికీ చెరగని ముద్ర వేసుకున్నారు. 1991లో కేవలం 120 మంది విద్యార్థులచే పాఠశాలను ప్రారంభించి అంచలంచెలుగా పాఠశాలను అభివృద్ధి చేస్తూ నేడు 1000 మందికి పైగా విద్యార్థులు ఆయన నాటిన విద్య అనే మొక్కతో విద్యాబుద్దులు నేర్చుకుంటున్నారు. రంగారావు తన తల్లి సీతమ్మ జ్ఞాపకార్థం 2005-06 సంవత్సరంలో జూనియర్ కళాశాలను ప్రారంభించగా, మూడు వందల మందికిపైగా విద్యార్థులు కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు. రంగారావు మరణానంతరం చదువుక్ను విద్యార్థులు 2013లో విగ్రహం ఏర్పాటు చేసి రంగారావుపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన తనయుడు కోటగిరి ప్రవీణ్ డైరెక్టర్‌గా పాఠశాల, కళాశాల బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

## ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు

### కొదుమూరు పాఠశాల విజయభేరి



చింతకాని సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మండల పరిధిలో పందిళ్ళపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్తు పాఠశాలలో మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ ఆటల పోటీల్లో ఇదే మండలానికి చెందిన కొదుమూరు జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థులు విజయ డంకా మోగించారు. కబడ్డీ, కోకో పోటీలలో అద్బుత ప్రతిభ కనబరిచారు. కబడ్డీలో జూని యర్ బాలురు, జూనియర్ బాలికల విభాగంలో ప్రథమ బహుమతిని, వాలీబాల్ జూనియర్ బాలుర విభాగంలో ప్రథమ బహుమతిని, సీనియర్ బాలుర విభాగంలో ద్వితీయ బహుమతిని అందుకున్నారు. అంతేకాకుండా కోకో పోటీలో సీనియర్ బాలికల సీనియర్ బాలురు, జూనియర్ బాలికలు, జూనియర్ బాలుర విభాగంలో ప్రథమ ద్వితీయ బహుమతులను అందుకుని మొత్తంగా ఎనిమిది బహుమతులు సాధించి మండలంలోనే పాఠశాలను అగ్రగామిగా నిలిపారు. వివిధ అంశాలలో శిక్షణనిచ్చి పాఠశాలకు ఎక్కువ బహుమతులు రావడానికి కృషి చేసిన వ్యాయమ ఉపాధ్యాయరాలు పేర్లభాగ్యలక్ష్మిని గ్రామస్తులుఅభినందించారు.




## గృహలక్ష్మి ఇండ్లు నిర్మించాలి

**-బీసీలకు రూ.1లక్ష లోన్ ఇవ్వాలి**

**-వృకాస జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



అర్హులైన వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు నిర్మించాలని బీసీకు చెందిన వారికి రూ.1లక్ష రుణసౌకర్యం కల్పించాలని వృకాస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామంలో సీపీయం పార్టీ కార్యకర్తలతో పర్యటించి గ్రామప్రజలతో మాట్లాడారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బీసీలకు లోన్‌లు ఇస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం .. ఒక్కరికో .. ఇద్దరికో ఇచ్చి గొప్పలు చెప్పుకుంటుందని, బీసీ లోన్ పథకాన్ని అందరికి వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీ.కృష్ణవేణి, నిర్మల ఎస్.కే.నజీర్, రమాదేవి, ఎస్.కే.నజీమా, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




మండల పరిధిలోని బి.కొత్తగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలకు వైద్యచికిత్సలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డాక్టర్‌లు సూచించారు. రెడ్‌క్రాస్ సభ్యులు డా.ఎస్.ఎల్.కాంతారావు, జీ.రాజారెడ్డి, డా.భానుప్రసాద్, మందపాటి సుధాకర్‌రెడ్డి, నోముల రామిరెడ్డి, రాజారెడ్డి, సర్పంచ్ కాటిబోయిన వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ లక్ష్మణ్‌రావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రూ.1.5కోట్లు నిధులు మంజూరు చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఎంపీపీ రేసులక్ష్మిలు తెలిపారు. ఈ సందర్భంగా మండలం కేంద్రం లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దుమ్ముగూడెం మండల అభివృద్ధికి ఎస్.డీ.ఎఫ్ (ప్రత్యేక అభివృద్ధి నిధులు) మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆ పార్టీ నాయకులు జానిపాషా, తునికి కామేశ్వరరావు, కెల్లా శేఖర్, కణితి లక్ష్మణ్, జుంజురి జైసింహా, తెల్లం భీమరాజు, తెల్లం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరంతో మృతిచెందలేదు

**-రేగుబల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డా.స్పందన**

**-జ్వర పీడితులు టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలోని ఉన్న రేగుబల్లి గ్రామాన్ని జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డా.స్పందన తన సిబ్బందితో కలిసి శుక్రవారం గ్రామంలో పర్యటించి గురువారం మృతిచెందిన గంట్ల నరేష్ కుటుంబాన్ని ఆమె పరామర్శించి వివరాలు సేకరించారు. రేగుబల్లి గ్రామానికి చెందిన గంట్ల నరేష్ (32) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడు గంట్ల నరేష్ డెంగ్యూ జ్వరం సోకి మృతిచెందాడని, కొన్ని వార్త పత్రికల్లో కథనాలు రావడంతో జిల్లా మలేరియా అధికారి రేగుబల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మృతుని కుటుంబసభ్యులతో మాట్లాడారు. మృతుడు గంట్ల నరేష్ డెంగ్యూ జ్వరంతో మృతిచెందలేదని, మృతునికి ఆల్కాహాల్ తీసుకునే అలవాటు ఉందని, ఊపిరితిత్తుల్లో నిమ్ము, పచ్చకామెర్ల, మల్టీ ఆర్గన్స్ ఫెయిల్యూర్ అవ్వడం వల్లన మృతిచెందాడని వారు గుర్తించారు. మృతుడు డెంగ్యూ జ్వరంతో మృతిచెందలేదని నిర్ధారించుకున్నారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి ర్యాపిడ్ ఫివర్ సర్వే నిర్వహించి దోమల నివారణకు దోమల మందును పిచికారి చేయించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని ఆమె ప్రజలకు తెలిపారు. అక్కడక్కడ ఉన్న మురికి నీళ్లల్లో జిమోఫాస్ మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ .. గ్రామంలో ఎవరికైనా జ్వరాలు సోకినట్లు అయితే ఆర్ఎంపీ డాక్టర్‌ల దగ్గరకు వెళ్ళకుండా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్తపరీక్షలు చేయించుకుని చికిత్సలు తీసుకోవాల్సిందిగా ఆమె సూచించారు. అనంతరం గ్రామంలోని ఆర్ఎంపీ క్లీనిక్‌లను తనిఖీ చేశారు. ఆర్ఎంపీలు ఎవరైనా పరిధికి మంచి వైద్యం చేసినట్లు అయితే క్రిమినల్ కేసులు పెడతామని ఆర్ఎంపీలను హెచ్చరించారు. జ్వరం సోకిన వారు ప్రోగ్రాం అధికారి, మలేరియా టోల్ ఫ్రీ నెంబర్ 7396602959 నెంబర్‌కు సమాచారం ఇచ్చినట్లు అయితే వైద్యఆరోగ్య సిబ్బంది ఇంటికి వచ్చి తగు సూచనలు, సలహాలను అందిస్తారని ఆమె తెలిపారు.

## ఉచిత ఓటర్ నమోదు కేంద్రం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా బూర్గంపహడ్ మండల కేంద్రంలో ఉన్న జమా మసీదులో శుక్రవారం జమియాత్ ఉలుమా ఆధ్వర్యంలో ఉచిత ఓటర్ నమోదు కేంద్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా ఓటర్ లిస్టులో ఓటు నమోదు చేసి, ఓటర్ లిస్టులో ఫోటో, పేరు, అడ్రస్ తదితర వాటిని తప్పులంటే సరి చేయడం జరుగుతుంది. జమీయాత్ ఉలుమా మౌలాన్ అబ్దుల్‌కరీం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం ఆంధ్ర, తెలంగాణ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఉచిత ఓటరు గుర్తింపు నమోదు కేంద్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 కొత్త ఓటరు గుర్తింపు కార్డులను, ఓట్లులలో మార్పులు చేర్పులు ఉన్న సరిచేశారు. ఈ శిబిరంలో హిందూ, ముస్లీం, క్రిస్టియన్ అన్ని మతముల వానికీ ఈ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ ఇర్ఫాన్, హాఫీజ్ జామిల్, ముఫ్తీ రఫిక్ అషరఫ్, షీమా తదితర ముస్లింలు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయి ద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# మావోయిస్టు కొరియర్ అరెస్టు

చర్ల ప్రభాతవార్త :



చర్ల మండలంలోని వెంకటచెరువు గ్రామప్రాంతంలో చర్ల పోలీసులు తమ సిబ్బందితో సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన కొరియర్‌ను అరెస్టు చేసినట్లు చర్ల సీఐ బీ.రాజగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కొరియర్‌ను విలేకర్ల ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. పట్టుబడిన వ్యక్తి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మీరథుర్‌తానా మండలం పుల్లుమ్ గ్రామం, గుత్తికోయ కులానికి చెందిన 20 సంవత్సరాల వయస్సు గల కుంజా ఉమేష్ అలియాస్ లచ్చుగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఇతను మావోయిస్టు పార్టీతో అనుబంధంగా ఉండే బాలల సంఘం నందు 2011వ సంవత్సరంలో చేరి మావోయిస్టు పార్టీ వారు గ్రామాలలో నిర్వహించే మీటింగులు, సభలలో పాల్గొంటూ వారికి సహాయ సహకారాలు అందించేవాడని, 2015వ సంవత్సరం వరకు బాలల సంఘంలో పనిచేసి అదే సంవత్సరం మీరతురు ఎల్‌వోఎస్ నందు పార్టీ మెంబర్‌గా చేరాడని, మైరమ్ ఘడ్ ఏరియా కమిటీకి చెందిన పాయం జిత్రు అలియాస్ అశోక్ కమాండర్‌గా ఉన్న 12వ ప్లాటున్‌కు బైరమ్‌ఘడ్ పరిసర ప్రాంతాలలో పనిచేశాడని, అలా 2022వ సంవత్సరం వరకు దళంలో పనిచేసి, పోలీసు వారి కదలికలను తెలుసుకోవడం కోసం కొన్ని రోజులు తన గ్రామం వద్దనే ఉండి పోలీసు వారి సమాచారంను మావోయిస్టు నేతలకు చేరవేసేవాడని, వారి ఆదేశాల మేరకు ములుగు జిల్లా వెంకటాపురం గ్రామం వచ్చి కూలీ పనులు చేస్తూ పోలీసు వారి కదలికలను తెలుసుకుంటూ అట్టి సమాచారాన్ని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కోమటివల్లి, కొండపల్లి గ్రామాలకు వెళ్ళి తెలంగాణ ప్రాంతానికి చెందిన మావోయిస్టు పార్టీ నాయకులైన దామోదర్, ఆజాద్, కంకనాల రాజీరెడ్డి, ఆడేళ్ల భాస్కర్, ఇంకొంత మందికి చేరవేస్తూ వారితో పరిచయం బలపడిన తరువాత అప్పటి నుండి వారు చెప్పిన పనులు చేస్తూ వారికి కొరియర్‌గా పనిచేస్తుండేవాడని అన్నారు. వారి ఆదేశాల మేరకు మావోయిస్టు పార్టీ 19వ వార్షికోత్సవాలను జరపడానికి కరపత్రాలను తీసుకువస్తున్న క్రమంలో కోమటిపల్లి నుండి బయలుదేరి పుసుగుప్ప మీదుగా వెంకటచెరువు ఊరి చివరకు రాగా పోలీసు వారు ఆపి ప్రశ్నించి అతని వద్ద నుండి సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన వారోత్సవాలను సంబంధించి 40 కరపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా నిషేధిత మావోయస్టు పార్టీకి ఎవరైనా సహకరించిన సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు టీవీఆర్ సూరి, నర్సిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# బూత్ లెవల్ గ్రామ కమిటీ విజయవంతం

## బిఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డ మల్లు నందిని



*బోనకల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని బూత్ కమిటీ గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధిర ఎంఎల్ఎ, సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మల్లు నందిని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని కొంతమంది నాయకులు ప్రజలను మోసం చేస్తూ దళితబంధు అంటూ ప్రలోభాలకు లొంగదీస్తూ వారు ప్రజలను మభ్య పెడుతున్నారని, అలాగే దళితబంధు ఎలా వచ్చిందో ఆ నాయకులకు తెలుసా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వానికి 9 సంవత్సరాల ఐదు నెలల పాటు గుర్తుకు రాని గృహలక్ష్మి పథకం ఇపుడు గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ఇంకో నెలలో రానుండగా గృహలక్ష్మి ఇస్తే ఎలా సాధ్య పడుతుందని, ఇల్లు కట్టాలంటే కనీసం ఆరు నెలలు పడుతుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవానికి ఆరు లక్షలు గృహ నిర్మాణానికి ఇస్తుందని తెలిపారు. ఈ నెల 17న జరగబోయే విజయ భేరి భారీ బహిరంగ సభలో ఐదు రకాల పథకాలకు మెనిఫేస్టో విడుదల చేస్తున్నారన్నారు. ఈ మేనిపేస్టో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గ్యారంటీ కార్డుతో అమలు చేస్తుందని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. మధిరలో భట్టి విక్రమార్క చేసిన అభివృద్ధి తప్ప మరి ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. అలాగే రాబోయే మూడునెలలు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పని చేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావాలన్నారు.

అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి అమ్మహస్తం కింద 9 రకాల సరుకులు, 500లకేగ్యాస్ ఎస్‌సీలకు 12 లక్షలు ఎస్సీ బంధు కింద ఇస్తామన్నారు.

అనంతరం ఇటీవల మృతి చెందిన కాశిబోయిన వీరయ్య కుటుంబానికి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో చేబోలు వీరబాబు, పులుసు రాజా, పులుసు వెంకటేశ్వర్లు, జి.నాగేశ్వరరావు, కొమ్మిన నాగేశ్వరరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ నన్నక లక్ష్మి, నాగేశ్వరరావు, బోనకల్ మండడలాధ్యక్షులు గాలి దుర్గారావు, బోనకల్ జడ్పిటిసి మోదుగ సుధీర్‌బాబు, కలకోట సొసైటీ చైర్మన్ రామకోట్వేశరరావు, యువజన నాయకులు ఉమ్మినేని రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు మర్రి రామారావు, యుత్ అధ్యక్షులు భద్రునాయక్, మండల నాయకులు గుడూరు వీరభద్రం, పెద్దప్రోలు కోటయ్య, గుడ్డారి గోవిందరావు, మండల యూత్ నాయకులు దారెల్లి రాకేష్, యంగల గౌతం, మర్రి సీతారాములు, చిట్టూరి నంద, పెద్దప్రోలు మురళీ, మంద శాంతయ్య, ఇరుగు రమేష్, ఇరుగు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

*ఎర్రుపాలెం ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మామునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం అండర్ 17 బాలికల మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, మండల విద్యాశాఖ అధికారి



ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు జగదీష్ ఈ క్రీడలను ప్రారంభించారు. ముందుగా జాతీయ



ఫ్లాగ్‌ను ఎంపీపీ దేవరకొండ శిరీష, స్పోర్ట్స్ ఫ్లగ్‌ను జడ్పీటీసీ శీలం కవిత ఆవిష్కరించారు. అనంతరం వివిధ పాఠశాల నుంచి వచ్చిన క్రీడాకారులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ క్రీడా పోటీల్లో 600 మంది పాల్గొన్నట్లు ఆర్గనైజ్ సెక్రటరీ వ్యాయామ ఉపాధ్యాయుడు జమ్మలయ్య తెలియజేశారు. వచ్చిన క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. అండర్ 14 బాల, బాలికలకు శనివారం జరుగును. ఈ కార్యక్రమంలో రాజుల దేర్లపాడు సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, డి.సత్యనారాయణరెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మర్రి భూమయ్య, పుల్లమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు బొగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, చిన్ని, గూడూరు సత్యనారాయణరెడ్డి, నరాల సాంబశివారెడ్డి,



మారుబత్తుల నాగేశ్వరరావు, భీమా వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



*దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*

అంగన్ టీచర్లను, వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అశ్వారావు పేట మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఐదు రోజులుగా అంగన్ వాడీ టీచర్లు, వర్కర్లు చేస్తున్న సమ్మె శిబిరం వద్దకు శుక్రవారం పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లను మరియు ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని న్యాయమైన వారి డిమాండ్‌ను నెరవేర్చాలని కోరారు. బూటకపు సర్కిలర్ ఇచ్చి ప్రభుత్వం మిమ్ములిని మోసం చేస్తుందని, ప్రభుత్వానిక గుణ పాఠం చెప్పాలని, ఈ సమస్యలను పరిష్కరించేంత వరకు కాంగ్రెస్ మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు శివ కృష్ణ, ఏఐటియుసీ మండల నాయకులు బెజవాడ రాము, సిఐటియు జిల్లా నాయకులు పిట్టల అర్జున్ సంఘీభావం తెలిపారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం



*దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*

మండల స్థాయి ఎఫ్‌జిఎఫ్ క్రీడలు గత రెండు రోజులుగా మందలపల్లి ట్రైబుల్ వెల్ఫేర్ పాఠశాల, కశాలలో నిర్వహించిన క్రీడలు శుక్రవారంతో ముగిశాయి. ఈ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మెమోంటోలను అందిచారు. అనంతరం ఆయన క్రీడా కారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు శారీరక శక్తిని, దేహ ధారుఢ్యాన్ని పెంచడమే కాకుండా పిల్లలందరితో ఐక్యమత్యంగా ఉండేలా దోహద పడతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలలో రాణించి కన్న తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్,, వైఎస్ ఎంపిపి ధార మల్లిఖార్జురావు, ఎంపిటీసీ అజయ్ కుమార్, మందలపల్లి సర్పంచ్ మడివి దుర్గ, దమ్మపేట ఉప సర్పంచ్ ధార యుగేందర్, కో ఆప్షన్ సభ్యులు బుడే , బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు యార్లగడ్డ బాబు, చిన్నశెట్టి సత్యనారాయణ, పగడాల రాంబాబు, అబ్దుల్ జిన్నా, పానగంటి చిట్టిబాబు పాల్గొన్నారు.




## నేడు కూనంనేని రాక



*బోనకల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగ సాయుధ వార్షికోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఉద్యమ కేంద్రమైన బ్రాహ్మణపల్లి లో ముగింపు సభను శనివారం నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. వారోత్సవాల ముగింపు సభకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆ నాడు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందని తెలిపారు. ఎందరో కమ్యూనిస్టు అమరుల త్యాగ ఫలితమే తెలంగాణకు నిజాం పాలన నుంచి విమక్తి కలిగిందని తెలిపారు. సాయుధ పోరాటంలో ఏ మానరతం పాత్రలేని ఆర్ఎస్ఎస్, బిజెపిలు చరిత్ర వక్రీకరిస్తున్నాయని తెలిపారు, నేటియువత నాటి అమరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో బోనకల్ ప్రాంతానికి ప్రత్యేక స్థానముందన్నారు. వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 16న ముగింపు సభకు ముఖ్య అతిధిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పాల్గొనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, సానుభూతి పరులు, పెద్దఎత్తున వారోత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఉచిత పశువైద్య శిబిరం విజయవంతం



*బోనకల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ వైరా వారి ఆధ్వర్యంలో పశువులకడ ఉచిత గర్భకోశ వ్యాధి నిరోధక శిబిరం శుక్రవారం నిర్వహించారు. పశువైద్యులు డాక్టర్ వై.అన్వేష్, పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ మోతుకూరి రాజయ్యలు పాల్గొన్నారు. గ్రామంలో 12 ఆవులకు, 19 గేదెలకు గర్భకోశ వ్యాధి నిరోధక చికిత్సలు, ఉచిత మందులు పంపిణీ చేశారు. 28 ఆవు, గేదె దూడలకు నట్టల నివారణా మందు తాగించారు. ఈ కార్యక్రమంలో రైతులు శీలం వెంకన్న, కోనంగి నర్సింహారావు, పంది వెంకటేశ్వర్లు, కుక్కల వెంకటేశ్వర్లు, పెంట్యాల ప్రతాప్, మోదుగు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చెక్కులు పంపిణీ



*ఎర్రుపాలెం ప్రభాతవార్త:*

మండలంలోని అయ్యవారి గూడెం సొసైటీ పరిధిలో గల నూతన సభ్యులు 23 మంది సభ్యులకు 23 లక్షలు, రుణమాఫీ పొందిన 32 మంది సభ్యులకు రూ.17,42,500లను సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో డిసిసిబి మేనేజర్ మగినం వీరభద్రరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగలక్ష్మి, భానుప్రియ, సెక్రటరీ మోహనరావు, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




# పూసుగూడెం పంచాయతీ ఓడీఎఫ్ ప్లస్ సాధించుట పట్ల కలెక్టర్ హర్షం

కొత్తగూడెం ప్రభాతవార్త:
స్వచ్ఛ సర్వేక్షన్‌లో ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయిలో పురస్కారం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక హర్షం వ్యక్తం చేశారు. గురువారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు నుండి అవార్డు స్వీకరించిన అధికారులు, సర్పంచ్‌లను శుక్రవారం ఐడిఓసిలో కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్నారని కలెక్టర్ చెప్పారు. పూసుగూడెం గ్రామపంచాయతీ ఓడిఎఫ్ ప్లస్ సాధించుట, విలేజ్ సెల్ఫ్ అసెస్మెంట్ పక్కాగా చేయడం ద్వారా రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించినట్లు చెప్పారు. ఇంకుడు గుంతల నిర్మాణం, నిర్వహణ, డంపింగ్ యార్డు నిర్వహణ, శ్మశానవాటిక నిర్మాణం, నిర్వహణ, గ్రామ పరిశుభ్రం, సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామంలో పచ్చదనం పెంచడానికి మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు బావున్నాయని, బాగా చేస్తున్నారని



అభినందించారు. సర్పంచ్, కార్యదర్శి సమన్వయంతో గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన అవార్డుల ప్రధానంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా జరిగిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పి సీఈఓ విద్యాలత, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపిఓ లక్ష్మయ్య, సర్పంచ్ బాణోత్ విజయ, కార్యదర్శి శ్రీను, అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. మన జిల్లా అన్ని రంగాలలో పోటీ పడుతూ ఆదర్శంగా ముందుండాలని చెప్పారు. అవార్డు సాధించి ఇతర పంచాయతీలకు ఆదర్శంగా నిలిచారని, ఇదే స్ఫూర్తితో మరిన్ని పంచాయతీలు రాష్ట్ర, దేశ స్థాయిలో అవార్డులు సాధించి మన జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ మధుసూదన్‌రాజు, డిపిఓ రమాకాంత్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపిఓ లక్ష్మయ్య, సర్పంచ్ విజయ, కార్యదర్శి శ్రీను, స్వచ్ఛ భారత్ మిషన్ సిబ్బంది రేవతి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్లకు ఘనసన్మానం

ములకలపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ములకలపల్లిలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో శుక్రవారం ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. మండల ట్రాన్స్‌కో ఇంజనీర్ లక్ష్మినర్సింహారావు, ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ గఫూర్‌పాషాలకు క్లబ్ బాధ్యులు కేదారేశ్వరరావు, సభ్యులు శాలువాలు కప్పి సత్కరించారు. ఎంపీటీసీ మెహరామణి, ఉపసర్పంచ్ అంజి, శెనగపాటి రవి, అనంతుల మహేష్, బిక్కుమళ్ల సుధాకర్, బండి కొమరయ్య, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ విధిగా వ్యక్తిగత బీమా చేసుకోవాలి

-ఏపీజీవీబీ ఆర్ఎం ఉదయ్

ములకలపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :



మండల పరిధిలోని జగన్నాధపురం ఏపీజీవీబీ ఆధ్వర్యంలో సీతాయిగూడెం గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఏపీజీవీబీ బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతిఒక్కరూ పీఎంబీమా, వ్యక్తిగత బీమా బ్యాంకుల ద్వారా లభించే చిన్న చిన్న బీమా పాలసీలు చేసుకోవాలని, బీమా చేయించుకున్న వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగి మరణించినట్లయితే సంబంధిత నామినీకి బీమా ప్రయోజనాలు చెందుతాయని ఆర్ఎం ఉదయ్ తెలిపారు. రాచన్నగూడెం పంచాయతీ మోటుగూడెంకు చెందిన కోండ్రు వీరాస్వామి జగన్నాధపురం బ్యాంకులో రూ.1000 ఎస్‌బీఐ జనరల్ గ్రూప్ పర్సనల్ ఆక్సిడెంటల్ బీమా చేయించుకున్నాడు. బైక్ యాక్సిడెంట్‌లో వీరాస్వామి మృతిచెందగా నామినీగా ఉన్న సత్యవతికి రూ.20లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు సేవలను ప్రజలకు నాటకాలు, బుర్రకథ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సునీల్, బ్యాంకు మేనేజర్ సిహెచ్.నరేష్, ఫీల్డ్ ఆఫీసర్ రాంరెడ్డి, క్యాజువల్ ఆఫీసర్ అమర్‌నాథ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రేమపేరుతో మోసం చేసిన యువకుడి ఇంటి వద్ద యువతి ఆందోళన

ములకలపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :
ప్రేమించిన యువకుడి ఇంటి వద్ద ఓ యువతి బైఠాయించి ఆందోళన చేసిన సంఘటన మండల పరిధిలోని జగన్నాధపురం ఎస్సీ కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. దమ్మపేట మండలం జగ్గారం గ్రామానికి చెందిన ఆదివాసీ యువతి ఊకే నాగమణి జగన్నాధపురం ఎస్సీ కాలనీకి చెందిన సంతోష్‌ను ప్రేమించింది. అయితే ఆ యువకుడు నువ్వు తిరుగుబోతువు నువ్వు నాకొద్దని ఆమెను నిరాకరించడంతో ఆ యువతి నాగమణి యువకుడు సంతోష్ ఇంటికి వచ్చి ఇంటి ఎదుట బైఠాయించి తనను వివాహం చేసుకోకపోతే ఆత్మహత్య చేసుకుంటానని, పోలీసులు తనకు ఆ యువకునితో వివాహం జరిపించి న్యాయం చేయాలని వేడుకుంటుంది.

## గణేష్ మండపాలకు పోలీసు వారి అనుమతి తప్పనిసరి..ఎస్ఐ సంతోష్

-డీజెలకు అనుమతి లేదు

లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త:
లక్ష్మిదేవి పల్లి మండలంలోని గణేష్ మండపాలకు పోలీస్ అనుమతులు తప్పనిసరి అని లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ పి. సంతోష్ తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఆదేశాలు మేరకు ఆయన వినాయక చవితి పండుగ నియమాలను విరించారు. హిందువుల మొదటి పండుగ వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహా ప్రతిష్ఠ, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో ఒక కమిటీగా ఏర్పడి వారి వివరాలు లక్ష్మిదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. ప్రయివేట్ స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఎర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థలయజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి అన్నారు. పోలీస్ అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాట్లు చేయరాదన్నారు. పోలీస్ శాఖతో పాటు ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆయా విభాగాలు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా మండపాల వద్ద ముందస్తు ఇసుక మరియు నీళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మండపాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. గణేష్ ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల వివరాలు, నిమజ్జనం చేసే తేదీని, సమయం , నిమజ్జన మార్గం, విగ్రహానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలన్నారు. మండపాల వద్ద శబ్ధకాలుష్య నిబంధనలు ప్రకారం మాత్రమే స్పీకర్లను ఉపయోగించాలని, ఉదయం 6గంటల నుండి 10వరకు మాత్రమే వాడాలన్నారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపల ఉండాలని, రాత్రి సమయాలలో మండపాలలో విలువైన వస్తువులు ఉంచరాదన్నారు. వినాయక మండపాలు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదని, బ్యానర్లతో రోడ్డుపైన రాకపోకలకు అంతరాయం కలిగంచరాదని. వినాయక చవితి ఉత్సవాల సమయంలో బాణసంచాలను ఉపయోగించారాదన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు. వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు నిమజ్జనానికి ఉపయోగించే వాహనం లైసెన్స్ ఉన్న మరియు అనుభవం ఉన్న డ్రైవర్లను ఉచయోగించవలెనని తెలిపారు. పోలీస్ శాఖ నియమ నిబంధనలు మేరకు వినాయక చవితి పండుగ చేసుకోవాలని లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ పి. సంతోస్ తెలిపారు.



## ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతి వేడుకలు

కొత్తగూడెం ప్రభాతవార్త:
శుక్రవారం సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హెడ్డాఫీస్ ఎదురుగా గల మోక్షగుండం విశ్వేశ్వరయ్య చౌక్‌లో భారతదేశం గర్వించే సివిల్ ఇంజినీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరెక్టర్ ప్లానింగ్స్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వరరెడ్డిలు పాల్గని విశ్వేశ్వరయ్య కాంశ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేడుకలలో పాల్గొన్న ఇంజనీర్‌లను, ఇతర అధికారులను ఉద్దేశించి డైరెక్టర్ ఆపరేషన్ ఎన్.వి.కే.శ్రీనివాస్ మాట్లాడుతూ.. విశ్వేశ్వరయ్య చాలా నిరాడంబరమైనటువంటి స్థాయి నుంచి ప్రపంచం గర్వించదగ్గ ఇంజనీర్‌లలో ఒకరుగా ఎదగడం భారతదేశానికి ఎంతో గర్వకారణం అన్నారు. ప్రతి యువ ఇంజనీర్ విశ్వేశ్వరయ్య జీవన ప్రస్థానాన్ని స్ఫూర్తిని పొంది కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహిస్తూ, కొత్త ఆవిష్కరణలను సమాజానికి అందించాలని తెలిపారు. జి.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. భారతదేశం యొక్క ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పినటువంటి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని ఇంజనీర్స్ డేగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని, ప్రస్తుత యువత విశ్వేశ్వరయ్యని స్ఫూర్తిగా తీసుకొని ఇంజనీరింగ్‌లో ప్రగతిని తీసుకురావడినికి తమ వంతు కృషి చేయడానికి పూనుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం సివిల్ టి.సూర్యనారాయణ, వివిధ విభాగాల జనరల్ మేనేజర్‌లు కే.బసవయ్య, ఎం.సుబ్బారావు, జి.వెంకటరమణ, బిహెచ్.వెంకటేశ్వరరావు, జి.మోహన్‌రెడ్డి, ఎస్.జగన్‌మోహన్‌రావు, జి.కమలాకర్, భూషణ్, సిహెచ్.నవీన్‌కుమార్, జి.ఎస్.జానకిరామ్, జి.నాగేశ్వరరావు, ఎన్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి

-త్వరలో కాంగ్రెస్ గ్రామ కమిటీలు

-పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్

పాల్వంచ రూరల్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా త్వరలోనే గ్రామ కమిటీలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్ గద్దల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. తొమ్మిదేళ్లపైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా నమ్ముకున్న పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరిగేలా గ్రామ కమిటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ భవిష్యత్తు మొత్తం యువత చేతుల్లోనే ఉందని, కావున యువకులు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.

# అంగన్‌వాడీలకు రూ.26వేల వేతనం చెల్లించాలి

**-సమ్మె విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు మానుకోవాలి**

**-అధికారుల బెదిరింపులు సరికాదు**

**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



పాల్వంచ, ప్రభాతవార్త :
అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేసి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని నెల రోజుల ముందే సమ్మె నోటీసు ఇచ్చినా సమస్య పరిష్కరించకుండా అధికారులు బెదిరింపులకు పాల్పడటం, తాళాలు పగలగొట్టడం ఏంటని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రశ్నించారు. బుధవారం పట్టణంలోని అంగన్‌వాడీలు చేపట్టిన ఐదవ రోజు సమ్మెకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అంగన్‌వాడీ సెంటర్‌ల తాళాలు పగలకొట్టే ఐకేపీ, పంచాయతీ సెక్రటరీలకు అప్పజెప్పడం సరైన పద్దతి కాదని, ఎవరి పని వారే చేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలను ఉల్లఘించి వ్యవహరిస్తుందని విమర్శించారు. సమ్మె విచ్ఛిన్నానికి చేసే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీన్‌కుమార్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కేతిని కుమారి, ఏడెల్లి మర్థమ్మ, పద్మ, మంజూ తదితరులు పాల్గొన్నారు.




## 17న జరిగిన విజయభేరి సభను విజయవంతం చేయండి

**-టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

కొత్తగూడెం ప్రభాతవార్త:



స్థానిక బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి నందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ.. ఈనెల 17న హైదరాబాదు తుక్కుగూడలో జరుగు విజయభేరి సభను విజయవంతం చేయాలని, ఈ సభకు ముఖ్యఅతిధులుగా మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే విచ్చేయుచున్నరు కావున భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుండి ప్రతి ఒక్క పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, ఐఎన్‌టీయుసీ నాయకులు, మహిళ నాయకురాల్లు, కాంగ్రెస్ అనుబంధ సంస్థలు విజయభేరి సభకు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి, మైనార్టీ పట్టణ అధ్యక్షురాలు జేరిక, కలిపాక సత్యనారాయణ, పట్టణ అధ్యక్షురాలు వాలి, మాలోత్ లక్ష్మణ్, గడ్డిగుట్ట నరేష్, నాగేందర్, చంద్రకళా తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద జరిగిన అనేక యాక్సిడెంట్స్‌కి ఆర్ అండ్ బి అధికారుల తప్పిదమే కారణం

కొత్తగూడెంటౌన్ ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం డిఎస్‌పి ని కలిసి రైల్వే అండర్ బ్రీడ్జ్ లోపాలను వివరించిన టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఇట్టి విషయం గతంలో కూడా అండర్‌బ్రీడ్జ్ వద్ద చాలా ప్రమాదాలు జరగి చాలామంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. దానికి గల కారణాలు సాంకేతిక పరంగా ఇక్కడ రోడ్డు మలుపు ఐఆర్‌సి నిబంధనల ప్రకారం జరుగలేదని నిపుణుల దగ్గర తెలుసుకోవడం జరిగింది. ఈరోడ్డు నందు సూపర్ ఎలివేషన్ అనగా వంపు, వెడల్పు, ఎత్తు, తగిన నిష్పత్తిలో జరుగులేదు దీని వలన ఎత్తైన వాహనాలు బోల్తా పడటం జరుగుతుంది. ఇట్టి విషయం ఆర్ అండ్ బి వారికి తెలసిన ఎటువంటి దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా ప్రమాదాలకు కారణం అవుతున్న దృశ్య వారి మీద తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఇట్టి విషయం విన్న డిఎస్‌పి నేషనల్ హైవే వారికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లిఖార్జున్, నూకల రంగారావు, అంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమెష్, కోటిష్ నాయక్, శనగ లక్ష్మణ్, గుడిగట్ట నరేష్, మాలోత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్ర విజయవంతానికి బిజేపీ నేతల కసరత్తులు

భద్రాచలంఅర్బన్,ప్రభాతవార్త:
శుక్రవారం బీజేపీ భద్రాచలం మండలం కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి నివాసంలో జరిగింది. ఈనెల చివరి వారంలో రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా జరిగే బస్సు యాత్రలపై అలాగే బస్సు యాత్రల విజయవంతం కావడానికి పలు అంశాలపై చర్చించడం జరిగింది. ముఖ్యఅతిధిగా రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, నియోజకవర్గ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్‌లు పాల్గొన్నారు. అలాగే ఈనెల 17న తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు, విశ్వకర్మ జయంతి ఈ మూడు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శులు చెలుబోయిన వెంకన్న, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, గడ్డం శ్రీహరి, అల్లాడి వెంకట సుబ్బారావు, కొంజర్ల ముక్తేశ్వరరావు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు జయరాజు, మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్, పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు పోలీసు వారి అనుమతి తప్పనిసరి

**-డీజెలకు అనుమతి లేదు**

**-కొత్తగూడెం 1టౌన్ సీఐ ఎం.కరుణాకర్**

కొత్తగూడెంటౌన్, ప్రభాతవార్త:



కొత్తగూడెం 1టౌన్ పరిధిలో ఏరాట్టపు చేసే గణేష్ మండపాలకు పోలీస్ అనుమతులు తప్పనిసరి అని కొత్తగూడెం 1టౌన్ సీఐ ఎం.కరుణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఆదేశాలు మేరకు ఆయన వినాయక చవితి పండుగ నియమాల ను వివరించారు. హిందువుల మొదటి పండుగ వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహ ప్రతిష్ఠ, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో ఒక కమిటీగా ఏర్పడి వారి వివరాలు లక్ష్మిదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. ప్రయివేట్ స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థలయజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి అన్నారు. పోలీస్ అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాట్లు చేయరాదన్నారు. పోలీస్ శాఖతో పాటు ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆయా విభాగాలు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా మండపాల వద్ద ముందస్తు ఇసుక మరియు నీళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మండపాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. గణేష్ ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల వివరాలు, నిమజ్జనం చేసే తేదీని, సమయం , నిమజ్జన మార్గం, విగ్రహానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలన్నారు. మండపాల వద్ద శబ్ధకాలుష్య నిబంధనలు ప్రకారం మాత్రమే స్పీకర్లను ఉపయోగించాలని, ఉదయం 6గంటల నుండి 10వరకు మాత్రమే వాడాలన్నారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపల ఉండాలని, రాత్రి సమయాలలో మండపాలలో విలువైన వస్తువులు ఉంచరాదన్నారు. వినాయక మండపాలు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదని, బ్యానర్లతో రోడ్డుపైన రాకపోకలకు అంతరాయం కలిగంచరాదని, వినాయక చవితి ఉత్సవాల సమయంలో బాణసంచాలను ఉపయోగించారాదన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు. వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు నిమజ్జనానికి ఉపయోగించే వాహనం లైసెన్స్ ఉన్న మరియు అనుభవం ఉన్న డ్రైవర్లను ఉచయోగించవలెనని తెలిపారు. అయితే ఇలా ఏర్పాటు ఏసే మండపాలకు పలు శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని తెలిపారు.

## అధికారుల తీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు

**-కౌన్సిలర్ బీమా శ్రీవల్లి**

కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రభాతవార్త:
కొత్తగూడెం మున్సిపాలిటీలోని పరిధిలోని 36వ వార్డులో కొత్తగూడెం మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని అ వార్డు కౌన్సిలర్ భీమా శ్రీవల్లి అన్నారు. కౌన్సిలర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అధికారుల వద్ద సమస్యలపై పోరాడవలసి వస్తుంది. అధికార పార్టీలో ఉండి కూడ వార్డులో ప్రజల సమస్యల తీర్చలేకపోవడం బాధాకరంగా ఉంది అని, ఇప్పటివరకు పట్టణ ప్రగతిలో చూపించిన సమస్యలు నేటికి పూర్తి కాని పరిస్థితి నెలకొందని అన్నారు. అదేవిధంగా పూర్తి వ్యాపార సముదాయం కలిగిన ఈ వార్డులో రహదారుల విస్తీర్ణం పేరుతో విధి వ్యాపారులకు ఎటువంటి నోటీస్లు లేకుండా ఆరు గజాల వరకు రోడ్లు విస్తీర్ణం జరుగుతుంది అని, వాని బయభ్రంతులకు గురి చేస్తున్నారు. ఈ విధంగా చేసి అధికారుల అధికార పార్టీని బధనం చేస్తూ వార్డ్ కౌన్సిలర్‌లపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, దీనిపై వెంటనే తదుపరి చర్యలు తీసుకోవాలని నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుల భీమా శ్రీదర్, జీవిస్, చౌదరి, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఎంపీఎఫ్ సమస్యల పరిష్కారానికి సింగరేణి సహకారం

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్15 :** మాజీ సింగరేణీయుల సీఎంపీఎఫ్ సమస్యల పరిష్కారానికి సింగరేణి సహకారం అందిస్తుందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫిరెన్సు హాలు నందు సింగరేణి యాజమాన్యం సహకారంతో సీఎంపీఎఫ్ కొత్తగూడెంవారి ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షన్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పదవీవిరమణ చేసి ప్రతినెల పెన్షన్ కోసం ఎదురుచూసే సింగరేణీయులకు సౌకర్యవంతమైన సేవలు అందించడమే సింగరేణి భవిష్యనిధి కార్యాలయ సిబ్బంది లక్ష్యం అన్నారు. అనంతరం కొత్తగూడెం సీఎంపీఎఫ్ కార్యాలయం సహాయకమిషనర్ ఎం.కనకమ్మ మాట్లాడుతూ.. సీఎంపీఎఫ్ లబ్దిదారుల సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు చేపడతామన్నారు. పెన్షన్‌దారులకు ఏచిన్న ఇబ్బందివచ్చినా ఫోన్‌ద్వారా తమను సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాసరావు, మదార్‌సాహెబ్, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఏఐటీయూసీ నాయకులు సుబానీ, ఐఎన్‌టీయూసీ నాయకులు వెలగపల్లి జాన్, సీఐటీయూ నాయకులు ప్రసాద్, హెచ్ఎంఎస్ నాయకులు కొడిపల్లి శ్రీలత, బీఎంఎస్ నాయకులు భూక్యా కిషన్, సీఎంపీఎఫ్ సిబ్బంది బి.సీతారాం, మురళీకృష్ణ, నరహరి, మధు, ఏరియా స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం అభివృద్ధి బాధ్యత నాది

**-అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేసిన మంత్రి పువ్వాడ**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరాభివృద్ధి తన బాధ్యత అని, అందుకు శక్తివంచన లేకుండా గడిచిన 9 ఏళ్లు నిర్విరామంగా కృషి చేసి నగరాన్ని సుందరంగా ఇంకా చేయాల్సిన బాధ్యత తనపై ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలో 11, 47వ డివిజన్‌లలో రూ.2కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. 11 డివిజన్ కవిరాజ్ నగర్‌లో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.90లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. 47వ డివిజన్ మంచికంటి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.90లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సుడా నిధులు రూ.20లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజితో నిర్మించిన సీసీ రోడ్స్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఎస్‌డీఎఫ్ రూ.50 కోట్ల నిధులు మొత్తం కేవలం సైడ్ డ్రైయిన్లు, సీసీ రోడ్స్ కోసమే వినియోగించామని అన్నారు. అభివృద్ధే ఎజెండాతో ఇంత పెద్ద మొత్తంలో డివిజన్ల ప్రజల కోసం రవాణా సౌకర్యాన్ని మెరుగు పరిచామని అన్నారు. కచ్చా రోడ్డు మొత్తం సీసీ రోడ్లుగా మార్చిమని అన్నారు. రూ.10 కోట్లతో కావిరాజ్ నగర్ మజీద్ నుండి చెరువు బజార్ మజీద్ వరకు ఉన్న ప్రధాన మురుగు కాల్వను బాగు చేసి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా దుర్వాస, మురుగుకు శాస్వత పరిష్కారం చూపించడం జరిగిందని, ఆధునీకరణ అనంతరం అక్కడ ప్రలజకు అవసరమయ్యే పనులు చేపడతామని చెప్పారు. రూ.150 కోట్లతో ప్రధాన డ్రైన్‌లు అన్నిటికి 23 కిలో మీటర్ల మేర మురుగుకు శాస్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. మంత్రి అయి నాలుగేళ్ల అయిన సందర్భంగా కేటీఆర్ రూ.100 కోట్ల జీఓను ఇచ్చి పంపించారు అని తెలిపారు. నేను ఇక్కడ పుట్టి, ఇక్కడ పెరిగిన వాడిని కాబట్టే నా ఊరును అభివృద్ధి చేసుకోవాలని అనే తపన ఉంటుందని, బయట నుండి వచ్చిన వారికి ఆ తపన ఉండదని, మళ్ళీ ఒకసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని తద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని వివరించారు. కొందరు వస్తారు, ఆండలు పెట్టి, కౌగిలించుకుని దొంగ ప్రేమలు ఒలక బొస్తారని వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని సూచించారు. మీ కళ్ళ ముందే ఉన్న అభివృద్ధిని చూసి ఓటు వేయండి, మీ కళ్ళ ముందే ఉన్న పనులు చూసి ఓటు వేయండి, బీఆర్ఎస్ ప్రభుత్వంను మళ్ళీ గెలిపించడం ద్వారా ఇంకా అభివృద్ధిని మీరు చూస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ విజయ్‌కుమార్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ సరిపుడి రమాదేవి సతీష్, మాటేటి లక్ష్మీ నాగేశ్వరరావు, పసుమర్తి రాంమోహన్, ఆర్‌జెసీ కృష్ణ, మాటేటి రామారావు, కన్నం ప్రసన్న కృష్ణ, రుద్రగాని ఉపేందర్, బోజెడ్ల రాంమోహన్, మల్లేశం, మాటేటి కిరణ్, జాని తదితరులు పాల్గొన్నారు.





# క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** పలు క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు బహుమతులు అందజేశారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో జరుగుతున్న క్రీడా పోటీలను ఎమ్మెల్యే మెచ్చా శుక్రవారం తిలకించారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన వారికి ఆయన బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని అన్నారు. గెలిచిన వారు సంతోషపడటం సహజమని కాని ఓడిపోయిన వారు బాదపడవద్దని నేటి ఓటమి రేపటి గెలుపుకు చిహ్నాం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన పిఇటిలకు, పిడిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిసి రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరగా ఆయన త్వరలోనే మంజూరి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఎంపిడిఓ నాగేశ్వరావు, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె అబ్బాస్, సర్పంచ్ మడివి దుర్గ, పగడాల రాంబాబు, బుడే, యార్లగడ్డ బాబు, పానుగంటి చిట్టిబాబు, ఎస్ఐ రవికుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మహామేధావి మోక్షగుండం విశ్వేశ్వరయ్య

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్15 :** మహామేధావి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫిరెన్సు హాలు నందు ప్రాఖ్యాత సివిల్ ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినోత్సవం(ఇంజనీర్స్ డే) కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తొలుత మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వి.కృష్ణయ్య, ఎం.నర్సిరెడ్డి, డి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి, వెంకట్రావు, వీరభద్రుడు, రవీందర్, వెంకటరమణ, రమేష్, శ్రీనివాసమూర్తి, అబ్దుల్‌షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ చరిత్రలో లిఖించబడింది రైతాంగ సాయుధ పోరాటం



**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబీర్‌పాష**

**- కమ్యూనిస్టులను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్15 :** ప్రపంచచరిత్రలో లిఖించబడినది తెలంగాణ రైతాంగ సాయుధపోరాటమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబీర్‌పాష అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో పినపాక నియోజకవర్గస్థాయి తెలంగాణ సాయుధపోరాట వారోత్సవాలలో పాల్గొని మాట్లాడారు. ప్రజలను సుంకాల పేరుతో అరాచకాలు సృష్టిస్తుంటే కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో తిరుగుబాటుచేసి దొరలను, దొరల గడీలను, భూస్వాములకు ఎదురుతిరిగి వేలాదిమంది పోరాటం సాగించారన్నారు. అనంతరం సీపీఐ రాష్ట్రకార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్యాచారి మాట్లాడుతూ.. నైజాం సర్కారును, దొరలు, జాగీరుదారులను కూలదోసి 10లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ తరాలకు మార్గదర్శకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత వారోత్సవాల్లో భాగంగా జెండాను ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్నా లక్ష్మీకుమారి, కమటం వెంకటేశ్వరరావు, ఆర్.లక్ష్మీనారాయణ, అక్కి నర్సింహారావు, టి.నాగేశ్వరరావు, వై.రాంగోపాల్, సతీష్, ఎం.వెంకటేశ్వరరావు, అనంతనేని సురేష్, మల్లిఖార్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఓటర్ ఐడీ కార్డులోని తప్పులను సరిదిద్దుకోవాలి

**-ఈ నెల 19 వరకే అవకాశం**

**-మున్సిపల్ కమిషనర్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓటర్ ఐడి కొత్తగా అప్లై చేసుకున్న వాళ్లు వాళ్ల పేర్లు తప్పు ఉన్న అడ్రస్ చేంజ్ చేసుకోవాలి అనుకున్న, ఇంకా ఏదైనా కరెక్షన్ చేసుకోవాలి అనుకుంటే ఈ 19లోపు మాత్రమే ఉంది. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోగలరని అన్నారు. ఎఫ్6 , ఎఫ్7, ఎఫ్8 ఇప్పటివరకు 22615 వచ్చాయని తెలిపారు. డెంగ్యూ దోమల గురించి వివరిస్తూ ఖమ్మం నగర ప్రజలందరూ ఎక్కడ నిల్వ ఉంచుకోవద్దని డెంగ్యూ దోమలు ఎక్కువగా మంచినీరులోనే వచ్చే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల ఇంట్లో బాటిల్స్ రోడ్లు గాబులు, మూతలు, సీసాలు, టైర్లు ఇటువంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి లో అవును, స్టంపులు వాటిపైన మూతలు వేసుకోవాలని, ఈ డెంగ్యూ దోమ మంచినీటిలోని పెరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది. ఇప్పటివరకు వచ్చిన డెంగ్యూ కేసులన్నిటికి తక్షణమే స్పందించి వైద్యం అందించడానికి కావడానికి చెప్పారు. డెంగ్యూ కేసు వచ్చిన ఏరియాలో డెమోపాస్ స్ప్రే పిచికారి చేస్తున్నామని చెప్పారు. అందుకోసం వచ్చిన ఇంటి చుట్టుపక్కల అందరికీ శాంపిల్ సేకరించి ఇస్తున్నామని అన్నారు. ఒకవేళ డెంగ్యూ ఫీవర్ వస్తే వచ్చే లక్షణాలు గురించి వివరించారు. జ్వరం తీవ్రమైన తలనొప్పి కళ్ళ వెనుక నొప్పి కండరాలు, కీళ్ల నొప్పులు, వికారం, వాంతులు, ఉబ్బి గ్రందులు అసాధారణ బలహీనత, దద్దుర్లు, కడుపునొప్పి, దగ్గు, విరోచనాలు వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఒకవేళ ఎవరికైనా డెంగ్యూ ఫీవర్ బారిన పడితే తక్షణమే మీ దగ్గరలో ఉన్న వైద్యుని గాని, బస్తి దావకాన గాని, పల్లె దావకాన గాని వెళ్లాలని చెప్పడం జరిగింది. ఎక్కువసేపు విశ్రాంతి తీసుకోవాలని, ఎక్కువ బలాన్ని, ఇచ్చే పళ్ళ రసాలు తాగాలని అన్నారు. సెల్ఫ్ అసెస్మెంట్ గురించి చర్చించడం జరిగింది. జనవరి వరకు మొత్తం 1861 సెల్ఫ్ అసెస్మెంట్ వెరిఫై చేయడం జరిగిందని చెప్పారు. అందులో 36 ఇప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం జరిగింది. 25 ప్రైవేటు 11 గవర్నమెంట్ స్థలాల్లో వి అని తెలియగ 9 క్రిమినల్ కేసులు పెట్టడం జరిగిందని అన్నారు. అందరూ సిటిజెన్స్ యాప్‌ని దుర్వినియోగ పరచకుండా సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది.



## శాస్త్రవేత్త ఉమా మహేశ్వరరావును సత్కరించిన మంత్రి పువ్వాడ


**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** భారతదేశంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్ -3 ప్రయోగంలో ఖమ్మానికి చెందిన ఇస్రో శాస్త్రవేత్త వల్లూరు ఉమామహేశ్వరరావు ఆపరేషన్ మేనేజర్‌గా పాల్గొనడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇలా దేశం గర్వించదగ్గ ప్రయోగంలో ఖమ్మం యువకుడు భాగం కావడం తెలంగాణ రాష్ట్రానికే కాకుండా యావత్ తెలుగు ప్రజలకే గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా టెట్ పరీక్షలు

**పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన**

**కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :**



జిల్లాలో శుక్రవారం ఉపాధ్యా అర్హత (టెట్ ) పరీక్షలు ప్రశాతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ పేర్కొన్నారు. ఉదయం, మధ్యాహ్నం 2 సెషన్లుగా జరిగిన పరీక్షలకు ఉదయం 54, మధ్యాహ్నం 45పరీక్షా కేంద్రాను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఉదయం సెషన్ పరీక్షకి 12923మంది అభ్యర్థులకు గాను 10465 (80.98శాతం) హాజరు కాగా, 2458 (19.02శాతం) మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు , అలాగే మధ్యాహ్నం సెషన్ పరీక్షకు 10480మంది అభ్యర్థులకు గాను 9528 (90.92శాతం) హాజరు కాగా, 952 (9.08శాతం) మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అంతకు ముందు ఉదయం కలెక్టర్ ఆర్జేసీ డిగ్రీ కళాశాల, రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు.

# మేడే కానుకగా ప్రకటించిన రూ.వెయ్యి వెంటనే కార్మికులకు ఇవ్వాలి




**-ఐఎఫ్‌టియు డిమాండ్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం సఫాయి అన్న సలమంటూ రూ.1000 ప్రకటించి ఐదు నెలలు దాటిన ఈనాటికి కార్మికులకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.రామయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు. శుక్రవారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో జి.రామయ్య మాట్లాడుతూ.. పాలకులు వారి జీతాలు మాత్రం క్రమం తప్పకుండా తీసుకుంటారే తప్ప ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ పట్టణాలు పరిశుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ప్రకటించిన రూ.1000 ఇవ్వకపోక, ఇవ్వడానికి బడ్జెట్ లేదని చెప్పటం అంత్యర్యమేమిటని వారన్నారు. మున్సిపల్ పాలకవర్గం మే 1 నుంచి ప్రకటించిన రూ.1000 వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు ఖమ్మం నగర కార్యదర్శి కే.శ్రీనివాసరావు, అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దున్న గురవయ్య, జెట్టి గురవయ్య, వీరబాబు, నారాయణ, పార్ధు, ధర్మయ్య, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# అమావాస్య సందర్భంగా గోశాలకు దాణా వితరణ కార్యక్రమం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెంలోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల నిజ శ్రావణమాసం బహుళ అమావాస్య తిథి పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యుల ద్వారా సేకరించి రూ.70వేల విలువగల గో దాణాకు సంబంధించిన తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, బెల్లం బాక్సులు, ఆకుకూరలు, కూరగాయలు తదితర వస్తువులను శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షాన వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు, సభ్యులు వల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, పులిపాటి సంపత్‌కుమార్, వంగవీటి నవీన్, పెనుగొండ రామ్మోహన్‌రావు, దేవిశెట్టి శ్రీరాములు, గజ్జి సూర్యనారాయణ, ఇద్దగాని నాగేశ్వరావు, చల్లా రమేష్, సుంకర యల్లారావు, గంధం నాగేశ్వరావు, మన్నే కృష్ణ కుమారి, గోశాల భాద్యులు నారాయణ ఖండేల్వాల్, కేసా హనుమంతరావు, చైన్సింగ్ రాజపురోహిత్‌లు దాతల పేరున శ్రీ సురభి హోమము, గోపూజలు చేయించి, దాతలందరకు ధన్యవాదములు తెలియజేశారు.

# దశదినకర్మలకు హాజరైన పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** శుక్రవారం పసుమర్తి కృష్ణ ప్రసాద్ సోదరుడు నాగేశ్వరరావు దశదిన కర్మ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు కార్పొరేటర్, బానోతు బస్కి నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి, భోగగిరి మాజీ విద్యార్థి సంఘ నాయకులు, పూర్వ విద్యార్థుల సమ్మేళన కమిటీ అధ్యక్షులు, పసుమర్తి కృష్ణప్రసాద్, బందారు శ్రీనివాసరావు, దాసరి పూర్ణ, ఎన్.దాదకృష్ణ తదితరులు పాల్గొని పసుమూర్తి నాగేశ్వరరావుకి సంతాపం ప్రకటించి, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.






# అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్

అశ్వాపురం, సెప్టెంబర్13, ప్రభాతవార్త.

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం అంగన్‌వాడీ టీచర్లు నాలుగురోజులుగా చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీపీ ముత్తినేని సుజాత సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో అంగన్‌వాడీ సిబ్బంది అందించిన సేవలు మరువలేనివని, వారిని పర్మినెంట్ చేయాలని, కనీసవేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, మిని అంగన్‌వాడీ టీచర్లను మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా గుర్తించాలని వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధు సూదన్‌రెడ్డి, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్, జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దీన్, నాయకులు ముత్తినేని వాసు, ఒరుగంటి రమేష్‌బాబు, గాదె కేశవరెడ్డి, తెల్లం వీరభద్రం, యెక్కటి సత్యనారాయణరెడ్డి, బొబ్బల నాగేష్, మొర్సినేని చంద్రకళ పాల్గొన్నారు.



## ప్రభుత్వవిప్ రేగాను కలిసిన అమ్మాన్యూస్ సీఈవో కంది

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్15 :



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును హైదరాబాద్ అసెంబ్లీలోని తన కార్యాలయం నందు అమ్మాన్యూస్ ఛానల్ అండ్ మన్యంన్యూస్ సీఈవో కంది రామచంద్రారెడ్డి శుక్రవారం కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసినట్లు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్15 :



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం హైదరాబాద్ అసెంబ్లీలోని తన కార్యాలయం నందు ములుగుజిల్లా వాజేడు మండలానికి చెందిన టి.హేమాచారికి రూ.60వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో లెనిన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడే

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్15 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం పలుగ్రామాలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు నిర్వహించారు. పీహెచ్‌సీ సిబ్బంది గ్రామాలను సందర్శించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం డ్రైనేజీల్లో యాంటీలార్వ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, నాగజ్యోతి, లక్ష్మి, విజయ్‌కుమారి, వినయ్‌బాబు, భవాని తదితరులు పాల్గొన్నారు.

## మేరాదేశ్-మేరామిట్టీ

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్15 :



మణుగూరు మండల కేంద్రంలో భారతీయజనతాపార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారతప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు మేరాదేశ్-మేరామిట్టీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీఅంభయాంజనేయస్వామి ఆలయం నుంచి పినపాక నియోజకవర్గ నాయకులు మట్టిని సేకరించి ఢిల్లీలో అమరవీరుల స్థూపం నిర్మాణం కోసం పంపిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు జాడి దేవేంద్రవరప్రసాదు, లింగంపల్లి రమేష్, భూక్యా ప్రసాదు, చిరా సరస్వతి, నాగమణి, శ్రీనివాస్, కేకే.రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్లకు ఘనసన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్15 :




మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టినరోజు(ఇంజనీర్స్ డే) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీఎస్‌ఈబీ ఏడీఈ జీవన్‌కుమార్, మణుగూరు మున్సిపాలిటీ ఏఈ సత్యనారాయణలను ఘనంగా సన్మానించారు. మణుగూరు లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లారిశెట్టి హరిబాబు, అధ్యక్షులు పూర్ణచందర్‌రావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, అడబాల నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపీఎఫ్ పాస్‌పుస్తకాలు అందజేయాలి

**- ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సీఎంపీఎఫ్ కమిషనర్‌కు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్15 :



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సీఎంపీఎఫ్ జమ వివరాల పాసుపుస్తకాలను అందజేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎంపీఎఫ్ కమిషనర్ కనకమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే.నాసర్‌పాషా, మంగీలాల్, హతీరాం, నాగేశ్వరరావు, గోపి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులకు అండగా కాంగ్రెస్

పినపాక, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



అంగన్‌వాడీ ఉద్యోగులు తమ డిమాండ్‌లను పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ మండలాధ్యక్షులు గోడిశాల రామనాథం శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల కష్టాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. కరోనా కష్టకాలంలో వారు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. అలాంటి సేవలకు కష్టాన్ని గుర్తించి రాష్ట్రప్రభుత్వం న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కొంబత్తిని శ్రీను, మాటూరి ప్రవీణ్, బత్తుల వెంకటేశ్వర్‌రెడ్డి, కాంతారావు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలకు ఐటిసి ఎంఎస్‌కే బంధన్ చేయూత

అశ్వాపురం, సెప్టెంబర్13, ప్రభాతవార్త.



ఐటిసి ఎంఎస్‌కే బంధన్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని 24మంది ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి 8400రూపాయలచొప్పున బంధన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దీపక్ అందజేశారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దీపక్ మాట్లాడుతూ ఒంటరిగావున్న నిరుపేద మహిళలు చిరువ్యాపారం చేసుకుంటూ తమకాళ్ళపై తాము నిలబడేందుకు రెడిమేడ్ ఐటెమ్స్, బట్టలదుకాణం, కిరాణా సరుకులు, లాండ్రి, ఫ్యాన్సీ, కూరగాయలు, పండ్లు, చికెన్‌షాపు, చేపల వ్యాపారం, కుట్టు మిషన్ల కొరకు ఆర్థికసాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు మాట్లాడుతూ ఒంటరి మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న బంధన్ సంస్థను అభినందించారు. బంధన్ ఏరియా కో ఆర్డినేటర్ ఉత్తం మరిజిత్, వెంకటేష్, సాయి, సహదేవ్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై సమావేశం

పినపాక, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో తహసీల్దార్ శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఓటరు నమోదు ప్రక్రియలో తుదిజాబితా ఏర్పాటు చేసే క్రమంలో ఓటరు నమోదు ప్రక్రియలో తుదిజాబితా ఏర్పాటు చేసే క్రమంలో ఓటరు నమోదు, తొలగింపు, సవరణలపై అఖిలపక్ష నాయకుల సందేహాలు, అభ్యంతరాలు తీసుకుని పరిష్కారంపై అవగాహన కల్పించారు. ఎవరైనా యువతీ యువకులకు 18 సంవత్సరాలు నిండినట్లయితే తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ఆర్ఐలు బాలకృష్ణ, వీరభద్రం, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పాలు పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# దళిత రాబందుల పై చర్యలు తీసుకోవాలి



ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త15:

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను దళారి రాబం దులు ప్రజలను దోచుకుం టున్నరని,బీసీ,మైనార్టీ,దళిత బంధు పథకాల్లో లక్షల రూపాయలువసూల్ చేస్తున్నట్లు తక్షణమే ఈ దళారీ రాబందుల పై చర్యలు తీసుకోలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పట్టణ,మండల పార్టీ అధ్వర్యంలోధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో పాల్గొన్న జిల్లా జెడ్పీచైర్మన్ కోరం కనకయ్య మాట్లాడుతూ, అనర్హులకు దళిత బంధు పథకాన్ని వర్తింప చేస్తున్నట్లు, భార్యలు ఉద్యోగస్తులైతే భర్తలకు,భర్తలు ఉద్యోగస్తులైతే భార్యలకు, పిల్లలకు,గతంలో ఎస్సీ కార్పోరేషన్స్‌లో రుణం పొందినవారికి,ఇప్పటికే పూర్తిస్థాయిలోఆర్థికంగ స్థిరపడిన వారికే ఈ పథకాన్ని వర్తింప చేశారన్నారు. దళిత బంధు ఇప్పిస్తానంటు ఇప్పటికే పథకంలో పేర్లు వచ్చి లబ్బిదారులన నుంచి రూ.2 నుంచి3లక్షల వరకు డిమాండ్ చేయంటం కొందరి వద్ద ఇప్పటికే వసూల్ చేయటం జరిగిందని ఆరోపించారు.ఇప్పటికే ఇచ్చిన బీసీ బంధలో రూ.10 నుంచిరూ20 వేలు వసూల్ చేశారని ఆరోపించారు.తక్షణమే ఈ ఎంపికలపై విచారణ చేయించచి నిజమైన పేద దళిత,బీసీ,మైనార్టీ లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రాజకీయ జోక్యం లేకుండా ఎంపికలు జరిగేలా చూడటంతో పాటు దళారుల పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోపులి సైదులు,జీవి భద్రం,మహబుబ్,వెంకట్,వెంకటేశ్వర్లు,సర్పంచు లు పాయం స్వాతి,కల్తీ పద్మ,లలిత,పూనెం కవిత,తాటీ చూక్కమ్మ,చాట్ల భాగ్యమమ్మ, ఎంపీటటీసీలు మండల రాము,పూనెం సురేందర్,కృష్ణ ప్రసాద్,తాటీయశోదా,బియని రజినీ,బానోత్ రోజా,ఉప సర్పంచ్‌లు తాటి రాంబాబు,కర్ర అరుణ,ఎల్లయ్య,,మండల,పట్టణ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త



## విజయభేరి సభను విజయవంతం చేయండి



ఇల్లందు,అర్బన్ సెప్టెంబర్ ప్రబాతవార్త15:

హైద్రాబదాద్‌లోని తుక్కుగుడాలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభకు హాజరవుతున్న సోనియాగాంధి సభను విజయవంతం చేయాలని భద్రదా–కోత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఎస్టీ పెల్ కన్వీనర్ డాక్టక్ జీ రవి కాంగ్రెస్ శ్రేణులకు,నాయకులకు,అభిమానులకు పిలుపునిచ్చారు.శుక్రవారం వారి పార్టీకార్యయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ,దేశంలో,రాష్ట్రంలో బిజేపి,బిఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగుచెందరాన్నారు.తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం,నిరుద్యోగ యువత కోసం,నీళ్లు నిధుల కోసం సోనియాగాంధీ తెలంగాణను ఏర్పాటు చేస్తే వీటిని ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించి కుటుంబ పాలనను కొనసాగిస్తున్నట్లు ఆరోపించారు.హైద్రాబాదలో జరిగే విజయభేరి సభలో 5 గ్యారెంటీ స్కీంలను సోనియాగాంధి ప్రకటించన్నుట్లు తెలిపారు.తెంగాణలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలలిచిన వెంటనే వీటిని అమలు చేయన్నుట్లు తెలిపారు.ఈ సమావేశంలో కృష్ణ,తిరుమల్, ఆనందర్, వేణుగోపాల్, ఆరవింద్‌స్వామి, రవి, కమలబాయ్, ఖాదర్‌బాబు,సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి : సిఐ

గుండాల, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :

గుండాల, కొమరారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గణపతి మండపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఉత్సవ కమిటీలకు సిఐ రవిందర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ రవిందర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ప్రతిష్టించే కమిటీలు విధిగా ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలని అన్నారు. కమిటీలు సంబంధిత గ్రామ పంచాయితీతోపాటు, విద్యుత్‌శాఖ, మైక్ పర్మిషన్ అనుమతులు తీసుకొని అట్టి పర్మిషన్ కాపీలు, కమిటి సభ్యుల పేర్లు పోలీస్‌స్టేషన్‌లో ముందస్తుగా ఇచ్చి అనుమతులు పొందాలని సూచించారు. ప్రధాన రహదార్లు, వీధుల్లో గల రోడ్లపై అడ్డంగా మండపాలు, పందిర్లు వేయరాదన్నారు. బలవంతపు చందాలు వసూలు చేయరాదని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టరాప్ విగ్రహాలను వాడకుండా కృత్రిమంగా మట్టితో తయారు చేసిన విగ్రహాలను వాడాలని అన్నారు. ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైక్, స్పీకర్లు వినియోగించాలని, పగలు, రాత్రి సమ యంలో మండపాల వద్ద కనీసం ఒక్కరైనా కాపలా ఉండాలని అన్నారు. పై నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు.



## సీఎంను కలిసి ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త15

ఎస్టీ నియోజకవర్గమైన ఇల్లందులో నాన్ ట్రైబ్స్‌కు గృహలక్ష్మి పథకం వర్తించేలే చూడాలని ప్రగతి భవనంలో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి విన్నవించినట్లు ఎమ్మెల్యే హరిప్రియ తెలిపారు.నియోజకవర్గం పరిధిలోని 2 వేల మంధి నాన్ ట్రైబ్స్‌కు గృహలక్ష్మి కింది ఇండ్లు మంజూరీ చేపేందుకు అంగీకరించినట్లుతెలిపారు.ఈ మేరకు తక్షణమే ఈ పథకం వర్తింప చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలుజారీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భం సీఎంకు ధన్యవాదాలు,కృతజ్జతలు తెలిపారు.

# కొమ్మినేపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను సందర్శించిన కేంద్ర బృందం

కామేపల్లి, ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను కేంద్ర బృందం శుక్రవారం సందర్శించింది.జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలకు అనుగుణంగా కేంద్రంను తీర్చిదిద్దడంతో కేంద్ర బృందం సందర్శించింది.ఈ సందర్భంగా రికార్డులు, రిజిష్టర్‌లను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు.కేంద్ర బృందానికి డాక్టర్ నెల్లూరి చందన, జి.శిరీషల సారథ్యంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు



సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉస్మాన్‌ఖాన్, సీహెచ్‌వో సుధారాణి, హెచ్‌ఈవో బి.దూప్‌సింగ్, హెల్త్



సూపర్‌వైజర్ నరేందర్‌నాయక్, ఏఎన్‌ఎంలు రేణుకా రాణి, నవత, హెల్త్ అసిస్టెంట్లు ఎం.శ్రీనివాస్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలి



కామేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుడిపూడి శ్రీనివాసరావు కోరారు.అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవంలో భాగంగా కామేపల్లి మండలం గరిడేపల్లి పాఠశాలలో సోమవారం మాక్ పోలింగ్ నిర్వహించుట ద్వారా స్కూల్ పీపుల్ లీడర్‌ను ఎన్నుకోన్నారు.ఈ సందర్భంగా పోలింగ్ విధానం, ఓటర్ స్లిప్పు ఎన్నికల అధికారులు, పోటీచేసే అభ్యర్థులు, ప్రచార అంశాలను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాగిరెడ్డి జే.దేవాసింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కాలేజి ప్రారంభం చేసి అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పటు చేసిన కృతజ్ఞత సభతో టెట్ రాస్తున్న అభ్యర్థులకు ఇబ్బందులకు గురి చేయడం సిగ్గు చేటు అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. శుక్రవారం రగుడు బైపాస్‌లో వర్చువల్‌లో మెడికల్ కాలేజిని సిఎం కేసిఆర్ ప్రారంభించుకోవడం స్వాగతిస్తున్నమన్నారు.రాజకీయ లబ్ధి పొందడం కోసం జిల్లాలో టెట్ పరిక్ష రాస్తున్న అభ్యర్థులకు భారి ట్రాపిక్ జామ్‌తో పరీక్ష సెంటర్ దగ్గర డిజే సౌండ్‌లు, మైకులు ఇబ్బందుల పడేల చేయడం సరికాదని అన్నారు.

## ప్రశాతంగా ముగిసిన టెట్ పరీక్ష

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్లలో టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన టెట్ పరీక్షలకు 15 కేంద్రలలో ఉదయం పరీక్షకు 3378 మంది హాజరుకాగా 2768 మంది హాజరయ్యారు.610 గైహాజారు అయ్యారు.మద్యహ్నాం పరీక్షకు 2937 మందికి 2757 అభ్యర్థులు హాజరయ్యరు. 180 మంది గైహాజరయ్యరు.ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయి.

## ప్రజాస్వామ్యం చట్టాలపై విద్యార్థులకు అవగాహన

కామేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా కామేపల్లి జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్యం, చట్టాలు,బాలల హక్కులపై శుక్రవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రతీ తరగతిలో క్లాస్ లీడర్‌ను ఎన్నుకున్నారు.ఇదే తరహాలో ప్రజల కొరకు ప్రజల వలన ప్రజల చేత ఎన్నుకోబడే వారే పాలకులుగా వస్తారని వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కామేశ్వరరావు, ఎలక్షన్ ఆఫీసర్‌గా ఎన్జీసి కన్వీనర్ పెసర ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి ఈర్యా, మురళీకృష్ణ,సత్యనారాయణ, శ్రీనివాస్, పద్మ, స్వర్ణలత, గంగ, ప్రసాద్, కృష్ణ, బాబురావు, రాజశేఖర్, కబీర్‌దాస్, రఘుకుమార్, పాల్గొన్నారు.




# రైతులు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలి

**రూ. 20 లక్షల చెక్కును అందించిన ఆర్ఎం**

*దమ్మపేటరూరల్, ప్రభాతవార్త :*

రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని, ప్రతి సంవత్సరం వడ్డీ చెల్లించుకుంటూ పోతే బ్యాంకులు ఆర్థికంగా బలోపేతం అవుతాయని, బ్యాంకుల ద్వారా అందించే వివిధ రకాల ఋణాలు, భీమా సౌకర్యాలు, సంబందిత ప్రయోజనాల గురించి రైతులకు, వినియోగదారులకు అవగాహన కల్పించారు. శుక్రవారం మందలపల్లిలో జాతీయ ఆర్థిక అక్షరాస్యత, రైతు ఋణమాఫీలపై వరంగల్, కొత్తగూడెం రీజియన్ల మేనేజర్ యం.ఉదయ్, నోడల్ అధికారి సునీల్ అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణా రెడ్డి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆర్ ఎం విచ్చేశారు. దమ్మపేట శాఖలో భీమా పొందిన మందలపల్లికి చెందిన నళ్ళగుళ్ళ సీతారామరాజు అనే వ్యక్తి అకాలమరణం పొందగా వారి కుటుంభ సభ్యులకు రూ.20 లక్షల రూపాయల భీమా మొత్తాన్ని నళ్ళగుళ్ళ నవీనకు చెక్కు రూపంలో అందించారు. అనంతరం మాట్లాడుతూ బ్యాంకులలో తీసుకున్న వ్యవసాయ ఋణాలు లేదా వ్యవసాయేతర ఋణాలకు సకాలంలో వడ్డీలు చెల్లించడం వలన బ్యాంకులు ఆర్థికంగా



బలోపేతం అవుతాయన్నారు. దాని వలన మరికొందరికి క్రొత్త ఋణాలను అందించ వచ్చునన్నారు. డ్వాక్రా మహిళలు కూడా తీసుకున్న ఋణాలకు సకాలంలో చెల్లింపులు సక్రమంగా చేసినట్లైతే వడ్డీలు లేని ఋణాలను పొందవచ్చునన్నారు. సక్రమంగా చెల్లించే ప్రతి డ్వాక్రా గ్రూప్ నకు ఋణ పరిమితి 20 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. రైతులకు నూతనంగా పాడి పరిశ్రమలు (డైరీ ఫామ్స్), పౌల్ట్రీ ఫామ్స్ (కోళ్ళ ఫారాలు ), వ్యవసాయ ట్రాక్టర్లు వంటి వాటికి ఋణ సదుపాయం పొందే అవకాశాన్ని కల్పించారని తెలిపారు. వాటితో పాటుగా విద్యార్థులు ఉన్నత విద్యలకు అవసరమైన ఎడ్యుకేషన్ ఋణాలను వారి వారి అర్హతనుబట్టి 30 లక్షల వరకు అందజేయనున్నామని అన్నారు. ఏదైనా వినియోగదారుడి యొక్క సిబిల్ స్కోర్ ఆధారంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.

భీమా సదుపాయాలు

ఏపిజివిబి నందు 18సంవత్సరాలనుండి 60 సంవత్సరాల వయసున్న వారికి ఎవరికైనా బ్యాంకు ఖాతా ఉన్నట్లైతే వారు ప్రతి సంవత్సరం 1000 రూపాయల చొప్పున భీమా ప్రీమియం చెల్లించినట్లైతే వారి ఆకస్మిక మరణానంతరం వారి కుటుంభసభ్యులకు బ్యాంకు వారి చేత 20 లక్షల భీమా నగదు మొత్తాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రధాన మంత్రి జీవన యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా లద్వారా సంవత్సరానికి 1456 రూపాయల ప్రీమియం చెల్లించినట్లైతే మరణానంతరం 24 లక్షల వరకు పందే అవకాశం ఉందన్నారు. దీనికి తోడుగా బంగారు ఆభరణాలపై అతి తక్కువ శాతం వడ్డీ తో ఋణాలు అందిస్తున్నామని తెలిపారు. రైతులు కూడా వారి పట్టాపాస్‌బుక్‌లు పొందిఉన్నట్లైతే వారికి కూడా పంట రుణాలు అందిస్తున్నామని అన్నారు. రైతులు, వినియోగదారులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఉన్నతకి ఎదగాలని, బ్యాంకులను కాపాడుకోవాలని బ్రాంచి మేనేజర్ రామకృష్ణారెడ్డి కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బి.కృష్ణా,అకౌంటెంట్ యం.వరుణ్, యస్బీఐ జనరల్ సిబ్బంది బి.కృష్ణకుమార్, కె.నాగేంద్రబాబు, సర్పంచ్ మడివి దుర్గ, యంపిటిసి దేవరపల్లి అజయ్ కుమార్, బ్యాంకు మిత్రలు ,డ్వాక్రా సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఆలయంలో టిడిపి నాయకుల పూజలు



*దమ్మపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు త్వరగా బయటకు రావాలని కోరుతూ టిడిపి నాయకులు జగదాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని నాచారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారి ఆలయంలో రాజమండ్రి సెంట్రల్ జైల్ నుండి చంద్రబాబు విడుదల కావాలని కాంక్షిస్తూ శుక్రవారం పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర, దమ్మపేట, అశ్వారావుపేట మండలాల టిడిపి అధ్యక్షులు ఎండి వలీపాషా, నార్లపాటి శ్రీనివాసరావు, అంకోలు వెంకటేశ్వరావు, రాయల సూరిబాబు, సురేష్, బుచ్చిరాజు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి



*దమ్మపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

ఈనెల 18నుండి జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల ఆధ్వర్యంలో దమ్మపేటలో నిరాహార దీక్ష చేపట్టారు. శుక్రవారం దీక్షా శిబిరం వద్ద నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 29ఏళ్ళుగా పోరాటం చేస్తున్నప్పటికి అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చి గెలిచాక విస్మరిస్తున్నాయని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అయినా ఎస్సీ వర్గీకరణ బిల్లు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కాగా వీరు చేస్తున్న నిరాహార దీక్షకు బిజెపి నాయకులు గొట్టిపూల శ్రీనివాసరావు, ఆళ్ళ జంగం, చెన్నారావు తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో నూనె గాంధి, కాంతారావు, పుల్లారావు, వీరయ్య, ముసలయ్య, కన్నారావు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన క్రీడా పోటీలు

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*

తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక గుడ్‌న్యూస్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోటీలను అతిథులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కాగా మండలానికి చెందిన వలు గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థినిలు పోటీల్లో



పాల్గొన్నారు. బాలికలకు సంబంధించి అండర్



14, అండర్ 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కృష్ణయ్య, పిఇటిలు, పిడిలు తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రుల స్థలంలో కబ్జాకు పాల్పడుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలి

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం కార్పొరేషన్ 1వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీ రామగుండం గంగపుత్రులకు 1984వ సంవత్సరంలో గోదావరి ముంపు బాధితుల కింద సర్వే నెంబర్ 322లో పునరావాసం కోసం ఇళ్ల స్థలాలు కేటాయించారని, అయితే కొందరు భూ కబ్జాదారులు గంగపుత్రులు గత 30 సంవత్సరాలుగా బతుకమ్మ ఆట, దసరా పండుగ, వినాయక నవరాత్రి ఉత్సవాలు, దేవీ నవరాత్రి ఉత్సవాలు వలు వివాహాది శుభకార్యాలు జరుపుకునే స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి అన్యాక్రాంతం చేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆరోపించారు. ఈ మేరకు రామగుండం తహశీల్దార్ కార్యాలయం ముందు గంగపుత్రులతో కలిసి ఆయన శుక్రవారం ఆందోళన చేపట్టారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 500 కుటుంబాల వరకు ఉపయోగపడుతున్నటువంటి ఈ స్థలాన్ని కేవలం స్వార్థపూరిత ప్రయోజనాల కోసం ఒకరిద్దరు కబ్జా చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకొని, అన్యాక్రాంతం అవుతున్న భూమిని యధావిధిగా గంగపుత్రులకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 500 కుటుంబాల గంగపుత్రులతోపాటు ఫస్ట్ డివిజన్ కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్, రామగుండం నియోజక వర్గ ఫిషరీస్ చైర్మన్ పల్లికొండ రాజేష్, యువజన విభాగం అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, రామగుండం పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, బొద్దుల శంకర్, పప్పీ, గంగపుత్ర సంఘం పెద్ద మనుషులు బింగి నరేష్, మల్లయ్య, రాజయ్య, రవి కుమార్, సంపత్, గట్టయ్య, ధర్మాజీ శంకర్, రాయలింగు, చింటూ, సూర్య తదితరులున్నారు.

## పివైఎల్ నూతన కార్యవర్గం ఎన్నిక



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) డివిజన్ నూతన కార్యవర్గంను శుక్రవారం ఎన్నుకున్నారు. కొత్తకావిడగుండ్ల గ్రామంలో పివైఎల్ డివిజన్ మహాసభలు కుంజ అర్జున్ అధ్యక్షతన జరిగాయి. ఈ సభలో జిల్లా కార్యదర్శి నూపా భాస్కర్ మాట్లాడుతూ ప్రణాళి బద్దంగా యువతకు ఉపాది అవకాశాలు లేక పోవడంతో యువత పెడదారిని పడుతుందని అన్నారు. అటువంటి పాలకుల విదానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలన్నారు. అనంతరం డివిజన్ కమిటీ అధ్యక్షులుగా కాక వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కోర్స రామకృష్ణ, కోశాదికారిగా కుంజ అర్జునలతో పాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, పోతుగంటి లక్ష్మణ్, గోవిందరావు, నీలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో కోల్ ఇండియా, సింగరేణిలో సమ్మె

**ఏఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీతారామయ్య, రాజ్‌కుమార్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

బొగ్గు గని కార్మికుల 11వ వేజ్ బోర్డు ఒప్పందం వల్ల అధికారుల వేతనాలు తగ్గాయని, కార్మికుల వేతనాలు పెరిగాయని అధికారుల సంఘం వేతన ఒప్పందం రద్దు చేయాలని కోర్టులో కేసు వేసిందని, అధికారుల సంఘం తీరును వ్యతిరేకిస్తూ అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో కోల్ ఇండియాలో, సింగరేణిలో జాతీయ కార్మిక సంఘాలు సమ్మె చేయాలని పిలుపునిచ్చాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లు తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావే శంలో మాట్లాడారు. ఈ నెల 11న హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తానంటే యాజమాన్యం, మిగతా కొన్ని సంఘాలతో కలిసి 22కు విడుదల చేయాలని అడ్డుకున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం ఈ నెల 22న ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి, అక్టోబర్ 28న ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనకార్యక్రమాలు చేపడుతా మని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్.ప్రకాష్, కె.స్వామి, ముస్కె సమ్మయ్య, అక్బర్ అలీ, కందుకూరి రాజారత్నం, రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, మద్దెల దినేష్, బుర్ర తిరుపతి, అఫ్రోజ్ ఖాన్, జి.ప్రభుదాస్, తాని రాజబాబు, ఆకునూరి శంకరయ్య, వొన్నాల లక్ష్మీనారాయణ, సదా మల్లేష్, బండారి కనకయ్య తదితరులున్నారు.

# టికెట్ ఇవ్వలేదని చింత లేదు: రాములునాయక్

## -కేసీఆర్ మాటే శిరోధార్యం టీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేస్తా-కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

**కారేపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త) :** వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా టిక్కెట్టు రాలేదని చింతలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ మాటే శిరోధార్యంగా భావిస్తూ శక్తి వంచన లేకుండా పార్టీ ఉన్నత కోసం పనిచేస్తానని వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గల వైఎస్ఎన్ గార్డెన్ యందు





శుక్రవారం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ సీఎం రిలీఫన ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల తహశీల్దార్ వి సురేష్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదపోయిన ఉమా శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం సీఎం కేసీఆర్‌ను ఎప్పుడు నా గుండెల్లోనే పెట్టి దాచుకుంటానని అన్నారు. తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి మార్గదర్శకంగా మారాయన్నారు. నాకు టికెట్ రాలేదనే బాధ లేదన్నారు. కేసీఆర్ నాకు దేవుడని ఆయన నా గుండెల్లో ఉన్నారన్నారు కేసీఆర్ మాట నాకు బాటని , కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేసే మనమందరం సైనికుల్లా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల జీవనంలో మార్పుకు తప్పిస్తున్న నేత కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అనుగుణంగా కార్పొరేట్ స్థాయిలో ఎవరైనా వైద్య చేయించుకుంటే ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే దిశలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. వృద్దాప్య పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతులకు రైతుబంధు, ఉచిత భీమా, సబ్సిడీపై యంత్ర పరికరాలు, దళిత, బీసీ, మైనార్టీ బంధువులు, గృహలక్ష్మీ లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేదలకు ఆపద్భాంధవుడు అయ్యారన్నారు. కూడు, గూడు, గుడ్డ ప్రణాళికను కేసీఆర్ అమలు చేసి చూపుతున్నారన్నారు. తెలంగాన ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు దేశ్యాప్తంగా అమలు కావాలంటే కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. మోదీ వచ్చిన తెలంగాణలో నిలబడిన బీజేపీని ప్రజలు విశ్వసించారన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ వైరాతో కలుపుకొని 100సీట్ల గెలుపుతో ప్రభుత్వ ఏర్పాటు ఖాయమన్నారు. కారేపల్లి మండలంలో 52మంది లబ్దిదారులకు 52మంది లబ్దిదారులకు రూ. 52లక్షల 637విలువైన చెక్‌లను 10మంది సీఎం రిలీఫన ఫండ్ లబ్దిదారులకు రూ. 4,13,500లు విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల , జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సొసైటీ దుగ్గినేని శ్రీనివాస్, వైస్ఎంపీపీ రావుఊరి శ్రీనివాసరావు, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు తొటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాస్, సంత ఆలయ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బానోత్ కుమార్, సర్పంచ్‌లు మాలోత్ కిషోర్,



అజ్మీర అరుణ, భూక్యా రంగారావు, గుగులోత్ పద్మ, ఆదెర్ల స్రవంతి, కుర్సం సత్యనారాయణ, మౌనిక, బానోత్ బన్సీలాల్, ఆదినారాయణ, బిజ్జ రాము, కల్తీ భద్రమ్మ, శంకర్, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, ఇమ్మడి రమాదేవి, బానోత్ రమేష్, శంకర్, మూడ్ జ్యోతి, శివరాత్రి, పార్వతి, అచ్చయ్య, కో ఆప్షన్ ఎండి అనిఫన, మండల మహిళ అధ్యక్షురాలు బానోత్ పద్మావతి, సొసైటీ డైరెక్టర్లు తోటకూరి రాంబాబు, మర్సకట్ల రోషయ్య, దేగల ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, మండల ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, నాయకులు అడపా పుల్లారావు, చెవుల చందు, బీసీ, మైనార్టీ సెల్ల అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, షేక్ గౌస్‌పాషా, ఉప సర్పంచ్ భూక్యా చాందిని, యువజన నాయకులు ఎర్రబెల్లి రఘు, బానోత్ కోటి, గుగులోత్ హారు, వీరన్న (చక్రం) జాల సాంబ, కరణ్‌సింగ్, అంగోత్ మత్రు, గుగులోత్ మంగ్య, కల్తీ అరుణ్, వాంకుడోత్ నర్స, జర్పుల చందర్, గుగులోత్ రమేష్, సతీష్,తోగడు శ్రీను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ క్రీడాకారుల శిక్షణలో వ్యాయామ ఉపాధ్యాయులదే కీలకపాత్ర



**కారేపల్లి, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త) :** గ్రామీణ స్థాయిలో విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని గుర్తించే క్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులచే కీలకపాత్ర లని కారేపల్లి ఎస్సై పి రామారావు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కారేపల్లిలో పోలీస్ స్టేషన్ నందు పీఈటీలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎస్‌జిఎఫ్ క్రీడలు జరుగుతున్న క్రమంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయమ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..... ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ప్రతిరోజు వ్యాయామం క్రమం తప్పకుండా పిల్లలచే నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ క్రీడల్లో ఆరోగ్యవంతంగా ఉండేందుకు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతా యన్నారు. నేడు జాతీయ స్థాయిలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరుస్తూ అనేక క్రీడలలో దేశానికి గుర్తింపు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయండి



**వైరా,సెప్టెంబర్15,(ప్రభాతవార్త):** ఈ నెల17వ తేదీన కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సరిహద్దు తుక్కుగూడ ప్రాంతంలో కాంగ్రేస్ పార్టీ ఆద్వరనయంలో నిర్వహించే విజయభేరి సభలో కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వైరా నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ నాయకులు, టిపిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తినాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు పిలుపునిచ్చారు. వైరా మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో వారు ఇరువురు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల తెలంగాణ ప్రజల కల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సోనియాగాంధి నెరవేర్చారని, కావున సోనియాగాంధి, రాహుల్‌గాంధి, ప్రియాంకగాంధి, మల్లికార్జున్‌ఖర్గే తదితర ఏఐసిసి అగ్ర నాయకులు పాల్గొనే విజయభేరి సభను విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రాముడు, నంద్రు నాగరాజు, వెంపటి రంగారావు, బొర్రా గోవిందరావు, గుత్తికొండ వీరబాబు, పాణ్యం భాస్కర్, యామాల భాస్కర్, తేజావత్ రామకృష్ణ, యామాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన ఏన్కూరు పట్టణం

## దేశంలో ప్రజలు కెసిఆర్ సంక్షేమ పథకాలైపు చూస్తున్నారు: బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ది మదన్‌లాల్

**వైరా,సెప్టెంబర్15,(ప్రభాతవార్త):** ఏన్కూరులో కళ్యాణ మండపంలో జరిగిన మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ హాజరయ్యారు. తొలుత జన్నారం వదనద బిఆర్ఎస్ నాయకులు,



కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మదన్‌లాల్‌కు ఘనస్వాగతం పలికారు. మహిళలు మదన్‌లాల్‌కు హారతి పట్టి నుదిటిపై కుంకుమ బొట్టు పెట్టి స్వాగతం పలికారు. అనంతరం గుడిలో మదన్‌లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుండి భారీ బైక్ ర్యాలీతో ఏన్కూరు వరకు సాగిన ర్యాలీకి అక్కడ పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అక్కడి నుండి మదన్‌లాల్ నడుచుకుంటూ కళ్యాణ మండపం వద్దకు చేరారు. అడుగడుగునా



మదన్‌లాల్‌కు ప్రజలు పెద్ద ఎత్తున ఇళ్ళల్లో నుండి వచ్చి స్వాగతం పలికారు. అనంతరం మదన్‌లాల్ మాట్లాడుతూ దేశం మొత్తం కెసిఆర్ సంక్షేమ పథకాల వైపు చూస్తున్నారని అన్నారు. ప్రతి పథకం ప్రతి కుటుంబానికి అందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అని, కెసిఆర్ పాలన అంటే సంక్షేమం అని, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వ్యవసాయ ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ గొర్రెల పంపిణీ, దళితబంద్,బ ఇసి బంద్ , గృహలక్ష్మి, ఆసరా పింఛన్లు, విదేశి విద్య, ఒంటరి మహిళకు పింఛన్, రైతుబంధు, రైతుభీమా, ఉచిత చేప పిల్లల పంపిణీ, పల్లెప్రగతి కార్యక్రమాలతో పలు సంక్షేమ పధకాలు పెట్టి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెదనద ఎత్తున పింఛన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని, గ్రామపంచాయతీ ఉంటే ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, నీటి ట్యాంక్ ఇచ్చి పెద్ద ఎత్తున మొక్కలు, నాటి కాలుష్య నిర్మూలనకు పునాది వేశారని అన్నారు. అందరం కలిసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను మూడోసారి చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బాదావత్ బుజ్జి, పలు గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### 200 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

ఏన్కూరు మండలంలో పలు గ్రామాలకు చెందిన పలు పార్టీలకు చెందిన సుమారు 200 కుటుంబాలు వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి బానోతు మదన్‌లాల్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## సింగరేణి ఓసిపి 1లో ఇంజనీర్స్ డే

**యైటింక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త).** భారత రత్న, ప్రఖ్యాత ఇంజనీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతిని పురస్కరించుకొని ఇంజనీర్స్ డే వేడుకలను ఓసిపి 1 కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఓసిపి 1 ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాక్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మోక్ష గుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఆయన విశిష్టతను, కార్యదక్షతను, భారత దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఆయన స్ఫూర్తితో సింగరేణిలో మనం చేసే ఇన్నోవేషన్స్, అడ్వాన్స్ టెక్నాలజీతో ఎంతో పురోగతి సాధించామని అన్నారు. కాలరీ ఇంజనీర్ జివి.సత్య నారాయణను శాలువా కప్పి, జ్ఞాపికతో సత్కరించారు.




# మండలంలో తగ్గుముఖం పట్టని జ్వరాలు

## ప్రైవేటు హాస్పత్రులలో నమోదవుతున్న వైరల్ ఫీవర్‌లు

పెనుబల్లి రూరల్, ప్రభాతవార్త:
మండల పరిధిలోగల గ్రామాలలో వైరల్ ఫీవర్లు విజృంభిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పులతో జ్వరాల తీవ్రత పెరిగింది. గత 15 రోజుల నుండి మండలంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రతి రోజు వచ్చే ఓపీ 100 మందిలో 70 మంది జ్వరంతో వచ్చేవారే. అందులో 10 మంది ఇన్ పేషెంట్లుగా హాస్పిటల్‌లో చేరుతున్నారు. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లక్షణాలతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు గ్రామాలలోని ప్రజలు క్యూ కదుతున్నారు. స్థానికంగా గ్రామాలలోని వైద్య సిబ్బంది అప్రమత్తమై దోమలు భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేస్తున్నారు. గడిచిన 10 రోజులలో ముత్తగూడెం, మండాలపాడు, కొత్త కారాయిగూడెంన గ్రామాలలో గ్రామానికి ఒక కేసు చొప్పున నమోదవుతున్నట్లు హెల్త్ డిపార్టెమెంట్ చెబుతున్నప్పటికీ, ప్రైవేటు రక్త పరీక్షా కేంద్రాలలో ప్రతి రోజు 3 డెంగ్యూ కేసులు పాజిటివ్‌గా నిర్ధారణ అవుతున్నట్లు తెలుస్తుంది. ఇదే కాకుండా టైఫాయిడ్, మలేరియా కేసులు రక్త పరీక్షా కేంద్రాలలో నిర్ధారణ అవుతున్నాయి. హెల్త్ డిపార్ట్‌మెంట్ వీటిని లెక్కల్లో చూపిచండంలేదు. మండలంలో రోజు రోజుకు విష జ్వరాలు విజృంభిస్తుంటే మండలంలోని మెడికల్ ఆఫీసర్‌ను వేరే మండలానికి ఇంచార్జి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా డిఎం అండ్ హెచ్‌వో డా. మాలతి ఆదేశాలు జారీ చేశారు. మండలంలో బాధితులు పెరుగుతుంటే ఇక్కడ వైద్య సిబ్బందిని వేరే మండలానికి ఇంచార్జిగా పంపడం ఏమిటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రతి గ్రామంలో మరోసారి హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, మండల వైద్య అధికారిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బాబుకు మద్దతుగా కధం తొక్కిన తెలుగు తమ్ముళ్లు

## -సత్తుపల్లిలో నల్లబ్యాడ్జీలతో భారీ ర్యాలీ -బాబు అరెస్టు జగన్ పతనానికి ఆరంభం

సత్తుపల్లి, సెప్టెంబబర్ 15, ప్రభాతవార్త:
ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, మాజీ ముఖ్యమంత్రి,, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని కక్ష పూరితంగా ఆంధ్రా ప్రభుత్వం రాజమండ్రి జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ సత్తుపల్లిలో శుక్రవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఐటి రంగంలో హైదబాదును అభివృద్ధి చేసి ఎంతో మంది నిరుద్యోగులైన యువతీ, యువకులైన నిరుద్యోగులకు ఉపాధి కల్పించి పరిపాలనా దక్షుడిగా పేరు పొందిన చంద్రబాబు నాయుడిని రాజకీయ కక్షతో అన్యాయంగా, అక్రమంగా ఎఫ్ఐఆర్‌లో పేరు నమోదుకాక పోయినా తప్పు పడుతూ సత్తుపల్లి శివారు మాధురి పంక్షన్ హాలు నుండి మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అగ్ర భాగాన పెద్ద ఎత్తున పాద యాత్రతో నడుస్తూ వందలాది మోటార్ సైకిళ్లతో నల్ల బ్యాడ్జీలు ధరించి చంద్ర బాబు నాయుడిని విడుదల చేయాలని, జై చంద్రబాబు .. జై జై చంద్రబాబు అంటూ పార్టీలక, కులమతాలకు





అతీయుతంగా పెద్ద ఎ త్తున తెలుగు తమ్ముళ్లు కథం తొక్కారు. ఈ నిరసన ర్యాలీలో సత్తుపల్లి, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి వేంసూరు మండలాల నుండి నుండి హాజరైన వందలాది మంది నల్ల బ్యాడ్జీలతో ప్రధాన రహదారి గుండా నినాధాలు చేస్తూ చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్న ర్యాలీని ఉద్దేశించి చంద్రబాబు మద్దతు దారులు

చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, చలసాని సాంబశివరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ముప్పటి శ్యామ్ సుధాకర్, పోట్రు రామారావులు మాట్లాడుతూ 14 సంవత్సరాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా పరిపాలన చేసి పాలనా రంగంలో ఎన్నో సంస్కరణలు చేసి దేశ , విదేశాలలో సైతం పేరు ప్రఖ్యాతలు పొందిన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడంతో ఆంధ్రా ముఖ్యమంత్రి జగన్ పాలనకు అంతమొందదానికి ఘడియలు ఆరంభమైయ్యాయని వారు హెచ్చరించారు.స్కిల్ ఎండి ఈ కేసులో చంద్రబాబు తప్పులేదని చెప్పినప్పటికీ కూడా కావాలని అక్రమంగా ఇరికించారని వారు ఆరోపించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కర్‌రావు, దొడ్డా శంకర్‌రావు, స్వామి దొర, సరికొండ శ్రీను, మురళీ రెడ్డి, మల్లూరు మోహన్, మట్టా ప్రసాద్, రాంబాబు, చందు, తెలుగుమహిళా నాయకురాళ్లు పోట్రు సరస్వతి, బొంతు విజయలక్ష్మీ, రమ్య, చందు ,మాధురి పలు మండలాల నుండి చంద్రబాబు నాయుడి అభిమానులు పాల్గొన్నారు.

## వంద పడకల హాస్పిటల్ పనులు పరిశీలించిన చైర్మన్

సత్తుపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:
నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల హాస్పిటల్ భవన నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ శుక్రవారం పరిశీలించారు. ప్రస్తుతం నడుస్తున్న ఏరియా హాస్పిటల్ శిథిలావస్థలో ఉండటంతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేకించి శ్రద్ధ తీసుకొని సీఎం కేసీఆర్ మరియు ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు. హరీశ్‌రావుల దృష్టికి తీసుకెళ్లి వందపడకల హాస్పిటల్‌ను మంజూరు చేయించి నిర్మాణానికి రూ. 34 కోట్లు నిధులు విడుదల చేయించారు.



ఇట్టి నిర్మాణ పనులను చైర్మన్ మహేష్ పరిశీలించి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సూపర్‌వైజర్ అజయ్‌కు సూచించారు. ముస్లీం మైనార్టీల కోసం వేంసూరు రోడ్డులోని నూతనంగా షాదీ ఖానా నిర్మాణ పనులను చేపట్టారు. ఈ షాదీ ఖానాకు రూ. 1 కోటి పైగా నిధులతో నిర్మించే



ఈ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అ ధికారులను చైర్మన్ మహేష్ కోరారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాత, కౌన్సిలర్ అనీల్, పర్వతనేని వేణు, కోట రాజ్ కుమార్,రఘు తదితరులున్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు విడుదల చేయాలి

పెనుబల్లి రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:
మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు విడుదల చేయాలి సీఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమల విఠల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చెలమాల సూర్యనారాయణ భవన్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల ఫెడింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్ర కటించిన గౌరవ వేతనం రూ. 3 వేలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 28 నాటికి కార్మికుల బిల్లులు విడదల చేయని పక్షంలో మధ్యాహ్న భోజన కార్మికులను కలుపుకొని సమ్మె చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతి, నాగమణి, గరిడేపల్లి లక్ష్మీ, నీలమ్మ, బొమ్మకంటి రాధ, ఉమా కుమారి, రాజమ్మ, ఉష పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త
33 కెవి. కుర్నవల్లి ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా మండల పరిధిలోని పెద్దకోరుకొండి, మిట్టపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న పెద్దకోరుకొండి, చెన్నూరు, రావికంపాడు, వెన్నవల్లి, లింగాల, ఎర్రబోయినపల్లి, చిన్నకోరుకొండి, పోచారం, తెలగారం, మర్లపాడు, తాళ్ళూరు వెంకటాపురం, యజ్ఞనారాయణపురం, ఓబులరావు బంజర, ముచ్చారం, విశ్వనాథపురం, పాయ్‌పూర్ తదితర గ్రామాల్లో శనివారం ఉదయం గం. 7.00ల నుండి మధ్యాహ్నం గం. 2.00ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని పెద్దకోరుకొండి విద్యుత్ ఎఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు తక్షణమే విడుదల చేయాలి




పెనుబల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త
మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో తేజవత్ ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల మధ్యాహ్న భోజన కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించిన గౌరవ వేతనం రూ. 3 వేలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28వ తేదీ నాటికి బిల్లులు విడుదల చేయని పక్షంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు, సిఐటియు జిల్లా కమిటి సభ్యురాలు మిట్టపల్లి నాగమణి, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల నాయకులు గరిడేపల్లి లక్ష్మి, చావల నీలమ్మ, బి. రాధా, బి. రాధమ్మ, ఉమాకుమారి, చాట్ల రాజమ్మ, ఉష, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## తల్లాడ గిర్దావర్ చింతకానికి బదిలి

తల్లాడ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త
తల్లాడ గిర్దావర్ జి. రాధిక చింతకాని తహశీల్దార్ కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ అయ్యారు. గత మూడు సంవత్సరాల నుండి రాధిక గిర్దావర్‌గా విధులు నిర్వర్తిస్తూ సర్టిఫికేట్ల విషయంలో పైసా లేనిదే పని కాదన్నట్లు విధులు నిర్వర్తించారు. మూడు సంవత్సరాల పాటు పనిచేసిన గిర్దావర్ కళ్యాణలక్ష్మి పథకంలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు కూడా ఉన్నాయి. సర్టిఫికేట్ల విషయంలో కొన్ని సందర్భాల్లో తీవ్రంగా జాప్యం చేయటంతో మొన్నటి వరకు పనిచేసిన తహశీల్దార్ ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ మందలించిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇటీవల పినపాక, నర్సింహారావుపేట గ్రామాల్లో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులను ఎంపిక చేయటంలో కూడా బహిరంగంగానే ముడుపులు స్వీకరించినట్లు ఆరోపణలున్నాయి. తల్లాడకు చెందిన ఓ రైతు బ్రతికుండగానే చనిపోయిన ట్లు మరణ ధృవీకరణ పత్రం కూడా ఇచ్చినట్లు కూడా ఆరోపణలున్నాయి. నెల రోజుల క్రితం కొందరు ఏసిపి అధికారులకు ఈమె అవినీతిపై ఫిర్యాదు చేయగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవటంకై ప్రచారం జరిగినట్లు తెలిసింది. అయితే ఇరవై రోజుల క్రితం తనను తల్లాడ నుంచి బదిలీ చేయాలని జాయింట్ కలెక్టర్‌కు అర్జి పెట్టుకోవడంతో ఆమె బదిలీ అనివార్యమైంది. ఉన్నతాధికారులు కూడా ఈమె వ్యవహార శైలిని గుర్తించి తల్లాడ నుండి బదిలీ చేశారని తెలిసింది.



## శ్రీను కుటుంబానికి బియ్యం అందజేత



**కామేపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీను మాతృమూర్తి దాసరి సరస్వతి దశదినకర్మకు క్వింటా బియ్యంను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, సిరిపురపు రవి, దాసరి రమణ, శంషుద్దీన్, గాదేపల్లి నర్సయ్య, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆలోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి విద్యుత్ దీపాలంకరణకు అనుమతి తప్పనిసరి

**కామేపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):**



ఈ నెల 18న వినాయక చవితి పండుగ సందర్భంగా మైకు, విద్యుత్ దీపాలంకరణ కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలని కామేపల్లి మండలం కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం కోరారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు నాణ్యమైన విద్యుత్ వైర్లను వినియోగించాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ పర్మిషన్ కొరకు ఒక కిలో వాట్ సరఫరాకు 1563/-, కిలోన్నర వాట్‌సరఫరాకు 2300/-, 2కిలో వాట్లకు కొరకు 3,020/- ఇలా ప్రతి కిలో వాట్ కొరకు 1500/- చెల్లించి సహకరించవల్సిందిగా ఆయన కోరారు.

## విజయభేరి సభను విజయవంతం చేయండి

**కామేపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సోనియాగాంధీ ఈ నెల 17న హైదరాబాదులోని తుక్కుగూడలో రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో నిర్వహించే విజయభేరి సభకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నందున ఆరు దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీకి బాసటగా నిలిచేందుకు వారికి కృతజ్ఞతలు తెలపడం కోసం కామేపల్లి మండలంతోపాటు ఇల్లందు నియోజకవర్గంలోని నలుమూలల నుండి పార్టీ శ్రేణులు, ప్రజలు భారీఎత్తున కదిలి ఘన స్వాగతం పలకాలని ఇల్లందు నియోజకవర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు, రైతన్నలకు, విద్యార్థులకు, కార్మికులకు, కరషకులకు, మేధావులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శుక్రవారం పిలుపునిచ్చారు. సోనియాగాంధీ పట్ల విశ్వాసాన్ని విధేయతను చూపించాల్సిన సమయం ఆసన్నమైందని ఏ ఆకాంక్ష కొరకైతే సోనియమ్మ తెలంగాణ ప్రకటించారో ఆ ఆకాంక్షలు నెరవేరాలంటే ప్రతి కార్యకర్త ఈ 3నెలలు కష్టపడి పనిచేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేలా కృషి చేసి ఆమెకు బహుమతిగా ఇవ్వాలని వారు కోరారు. ఈ సభా వేదికపైనే రానున్న ఎన్నికలలో సోనియమ్మ ప్రతి కుటుంబ సంక్షేమం కోసం 5గ్యారంటీ స్కీంలను ప్రకటిస్తారని తెలిపారు.

## మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి...

**కారేపల్లి, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త):**
గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కారేపల్లి పంచాయితీ 10వ వార్డు సభ్యుడు మైనార్టీ నాయకులు గౌసుద్దీన్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన బానోత్ మదన్‌లాల్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఇప్పటినుండి సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వైపే దేశం మొత్తం చూస్తోందని, ఇలాంటి సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో లేవన్నారు.



## కష్టపడి పని చేస్తే గుర్తింపు వస్తుంది



**ముదిగొండ, సెప్టెంబర్ 15,(ప్రభాతవార్త):**
ఉద్యోగంలో కష్టపడి పనిచేస్తే గుర్తింపు వస్తుందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు గాదె మోహన్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. ముదిగొండలో ఐఎన్‌టీయుసీ ఖమ్మం సబ్ డివిజన్ (ఎన్నిక) సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యూనియన్‌లో కష్టపడేవారికి గౌరవం ఇవ్వాలని, యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. యూనియన్ బలోపేతానికి అందరిని కలుపోకొని పోయేవారే అసలైన నాయకులన్నారు. ప్రమోషన్‌తో పాటు పెన్షన్ స్కీం అమలు చేస్తూ ప్రతి సెక్షన్‌కు 4పోస్టులు మంజూరు చేయాలన్నారు. ఆర్టిజెన్లకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్‌కె దావుద్, జి వెంటరామారావులతో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మందాటి సత్యనారాయణరెడ్డి, పులుకురు సీతరం గోపాల్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి మహిళా విభాగం రాస్తారోకో



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):**
టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడంను నిరసిస్తూ తెలుగుదేశం మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళలు శుక్రవారం రాత్రి నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం అన్యాయమని వారు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మహిళా విభాగం నాయకులు అక్కినేని లక్ష్మీ, చవడం భువనకృత, యార్లగడ్డ సరోజిని, పూర్ణ, రావెళ్ళ ఇందిర, రాయల లక్ష్మీ, కమల, దండా ఉమ, ప్రభావతి, మున్నంగి లక్ష్మీ, కడియాల నూతన, చెరుకూరి పార్వతి, మురికొండ సునీత, కామినేని అపర్ణ, నూతక్కి జ్వాల, జ్యోతి, కొణిదల సుగుణ, మద్దినేని పద్మావతి తదితరులు పాల్గొన్నారు.


## సాయుధ పోరాటంలో అసువులు భాసిన 31మందికి ఘన నివాళులు

**తిరుమలాయపాలెం/కూసుమంచి, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త):**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పిండిప్రోలు కేంద్రంగా నైజాం నవాబ్ రజాకారులను దొరలకు వ్యతిరేకంగా వీర్యచితంగా పోరాడి ఎంతో మంది అమరులయ్యారు. పిండిప్రోలు కేంద్రంగా పుచ్చలపల్లి సుందరయ్య, మల్లు స్వరాజ్యం లాంటి మహా నాయకుల సారధ్యంలో రజకార్లకు వ్యతిరేకంగా ఆయుదాలు పట్టి ఒక్క పిండిప్రోలు గ్రామం నుండి 31మంది రజకార్ల చిత్రహింసలలో వీర మరణం పొందారని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను శుక్రవారం పేర్కొన్నారు. పిండిప్రోలు గ్రామంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాలులర్పించి మాట్లాడుతూ.... నైజాం నవాబు పరిపాలనలో ప్రజల్ని కాపాడేందుకు పుచ్చలపల్లి సుందరయ్య సారధ్యంలో పిండిప్రోలు కేంద్రంగా అజ్ఞాతంలో ఉండి వారిని ఎదుర్కొని వందల ఎకరాల దొరల ఆధీనంలో ఉన్న భూములను పేద ప్రజలకు పంచి పెట్టిన ఘనత ఎర్రజెండా పార్టీలకు ఉందని అన్నారు. సాయుధ తెలంగాణ పోరాటంలో అమరులైన దొండేటి పుల్లయ్య, రాయల రామాయమ్మ, షేక్ చిలమలనూరి పెద్దమనుషులు రాయల రాంబాయమ్మ, రాయల వెంకటనారాయణ, రామనోబయిన వీరస్వామి, మరికొందరు పోరాటంలో వీరమరణం పొందారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పప్పుల ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ చల్ల వెంకటేశ్వర్లు, దొండేటి నిర్మల్‌రావు, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, నాగటి సురేష్, పప్పుల చిన్న ఉపేందర్, కిన్నెర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు సరికాదు : కందాళ

**తిరుమలాయపాలెం/కూసుమంచి, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త):**



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై ఏపీలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే కేసులు పెట్టడం దారుణమని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంలో ఇటువంటి కక్షపూరిత కేసులు పెట్టడం ద్వారా సాధించేది ఏమీ లేదని ప్రజలకు తమ సేవలు అందించేందుకు కృషి చేయాలని, అప్పుడే ప్రజలు మన్ననలు పొందుతారని ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మద్దతుతో గెలవాలి తప్ప రాజకీయంగా వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. చంద్రబాబుపై ఏపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.

## కాంగ్రెస్ నాయకుడు వీరయ్య మృతి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):**



కొర్లగూడెం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొత్తపల్లి వీరయ్య (75) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు వీరయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఎంపిపి వజ్జ రమ్య, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, కొర్లగూడెం గ్రామ సర్పంచ్ బచ్చలకూరి జ్యోతి, ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మేకల వెంకటేశ్వర్లు, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహారావు, దేగల మమత, మంకెనపల్లి రాము తదితరులు మృతుడు కొత్తపల్లి వీరయ్య భౌతికకాయంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు వీరయ్య కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## చంద్రబాబును అరెస్టు చేయడం అన్యాయం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):**
టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు వెల్లడించారు. నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో నూక హనుమంతరావు మాట్లాడుతూ ప్రజలలో నారా చంద్రబాబునాయుడుకు రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ చూచి ఓర్వలేకనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కక్షకట్టి ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. అక్రమ అరెస్టులతో నారా చంద్రబాబునాయుడు ప్రభంజనాన్ని అడ్డుకోలేరని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు తీగ వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రావెళ్ళ వెంకటేశ్వరరావు, రావెళ్ళ సుబ్బారావు, అల్లు రాజేందర్, కోలేటి మస్తాన్‌రావు, నాగుల్‌మీరా, వీసం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే పథకం గృహలక్ష్మి

**-గృహలక్ష్మి పథకం మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి పువ్వాడ**
**-వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, మీ అందరికీ ఈ పథకంను అందించే బాధ్యత నాదే**
**-రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**





ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
పేద వాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకంను తీసుకొచ్చిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకం ఖమ్మం కార్పొరేషన్‌లోని 2,3,4,8,26వ డివిజన్లు, రఘునాథపాలెం మండలం బూడిదంపాడు, ఈర్లపుడి గ్రామాల లబ్ధిదారులకు శుక్రవారం ఖమ్మం భక్త రామదాస్ కళాక్షేత్రంలో ఖమ్మం నియోజకవర్గంలో మంజూరైన లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పత్రాలు అందజేసి పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు ఖమ్మం నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు అదనంగా నేడు ఈ పథకం ద్వారా సొంత జాగ ఉన్న వారికి తమ సొంత ఇంటి కలను నెరవేర్చామని పేర్కొన్నారు. ఇప్పటికే వైఎస్ఆర్ నగర్‌లో 230 ఇల్లులు ఒకే సముదాయంలో నిర్మించి గేటేడ్ కమ్యూనిటీ తరహాలో అద్భుతంగా ఇల్లు నిర్మించి ఇచ్చినం అన్నారు. మరి కొన్ని చోట్ల ఇల్లు నిర్మాణం జరుగుతుందన్నాయని, వాటికి కూడా అర్హులైన పేదలకు పూర్తి పారదర్శకంగా అందిస్తామన్నారు. గడిచిన అతి తక్కువ సమయంలో నగరంలో 5 వేల మందికి ఇల్లు నిర్మించామని, 4 వేల మందికి జీఓ నెంబర్ 58 ద్వారా పేదల ఇళ్లకు పట్టాలు ఇచ్చామని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.12వేల కోట్లు వెచ్చిచి మొత్తం 4 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించిందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంకు 3 వేల ఇళ్లను నిర్మించనున్నామని, ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం 4వేల ఇళ్లకు దరఖాస్తులు రాగా ఇప్పుడు రెండు వేల ఇళ్లకు మంజూరు పత్రాలు అందిస్తున్నామని, రెండవ విడతలో మళ్లీ మిగిలిన రెండు వేల ఇళ్లను కూడా మీకు అందిస్తామని, ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, ఇక్కడ ఉండేది నేనే అని, మళ్ళీ మీ అందరికీ ఆ మంజూరు పత్రాలు అందించే నేనే అని, మీకు ఇచ్చే బాధ్యత నాదే అని, ఎం ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. గృహలక్ష్మి పథకం మంజూరైన లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయా పత్రాలను మంత్రి పువ్వాడ స్వయంగా పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విత్తనభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డిఓ గణేష్, తహసిల్దార్ స్వామి, జడ్పిటిసి ప్రియాంక, మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్స్, నాయకులు పాల్గొన్నారు.



## వైద్య విద్యలో నవ శకానికి నాంది పలికిన సీఎం కేసీఆర్

**-వర్చువల్ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం చేసిన సీఎం, పాల్గొన్న మంత్రి పువ్వాడ**
**-విద్యార్ధులకు శుభాకాంక్షలు, కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పువ్వాడ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగానికి పెద్దపీట వేసి వైద్య విద్యలో సీఎం కేసీఆర్ నవశకానికి నాంది పలికారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఒకేరోజు 9 ప్రభుత్వ నూతన మెడికల్ కళాశాలలో తరగుతులు ప్రారంభించి కేసీఆర్ తన మార్కును చూపించారన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నిర్మల్, రాజన్న సరిసిల్ల, వికారాబాద్, జనగామ, కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మెడికల్ కళాశాలలో తరగతులను సీఎం కేసీఆర్ వర్చువల్ విధానంలో ప్రారంభించి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటుతో జిల్లాలో కలిగే ప్రయోజనాలను, మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఉండే హాస్పటల్‌ల్లో అందే వైద్య సేవలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. మెడికల్ కళాశాల భవనాలు నిర్మాణం కోసం ఇప్పటికే ప్రభుత్వం రూ.166 కోట్లు మంజూరు చేసిందని వివరించారు.



## ఆయిల్ ఫామ్ నిర్ధేశిత లక్ష్యాన్ని సాధించాలి

**ఆయిల్ ఫామ్ సాగు పురోగతిపై జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సమీక్ష**

ఖమ్మం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ః
జిల్లాలో ఆయిల్ ఫామ్ నిర్ధేశిత లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం అన్నారు. నూనత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులతో ఆయిల్ పామ్ సాగు పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 2023-24వ సంవత్సరంలో 11,800ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుకై లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 2021-22నాటికి జిల్లాలో 8,067ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు ఉండగా, 2022-23నాటికి 11,551ఎకరాలకు చేరుకుందని అన్నారు. నేటి వరకు ఆర్ఎస్ఎస్ క్రాప్ బుకింగ్ పోర్టల్ 18,091 ఎకరాలు ప్రాంతం నమోదైనట్లు ఆయన తెలిపారు. జిల్లాలో టీఎస్ ఆయిల్ ఫెడ్, గొద్రెజ్ కంపెనీలకు లక్ష్యం ఇవ్వగా, సెప్టెంబర్ నాటికి 4,600ల ఎకరాల ప్రగతి సాధించామన్నారు. 2543 మంది రైతులు 11,212, 23 ఎకరాల్లో సాగుకు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ కొరకు 472 చోట్ల 2191. 17 ఎకరాలకు పరిపాలన అనుమతులు ఇవ్వగా, 154చోట్ల 736.75ఎకరాల్లో పూర్తి చేసినట్లు మిగిలిన ప్రాంతాల్లో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగుపై రైతుల్లో అవగాహన కల్పించాలని, ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే లాభాలు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై రైతుల్లో చైతన్యం తేవాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డి మదుసూదన్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి అనసూర్య, జిల్లా వ్యవసాయ శాఖ అదికారిణి సరిత పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



ఖమ్మం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ః
పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పిలుపునిచ్చారు. నూతన కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో మట్టి గణనాధులనే నెలకొల్పు కోవాలని సందేశాన్నిస్తూ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన అవగాహన గోడ పత్రికను కాలుష్య నియంత్రణ మండలి జిల్లా పర్యావరణ అధికారి బి రవీంద్రర్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలందరూ మట్టి గణపతులనే ప్రతిష్టించి , పివోపి విగ్రహాలను తగ్గించాలని సూచించారు. తద్వారా జల వనరులు, చెరువులు కాలుష్యం కాకుండా నివారించగలుగుతామన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారు మట్టి గణపతి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, దీనిలో భాగంగా ఈ నెల 18న వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణంలో ప్రధాన కూడళ్ళ వద్ద మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు, కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, పీవోపి ఉపయోగించడం వల్ల వృక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు.

## ఎస్‌బిఐటీలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త ః
మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో వేడుకలు శుక్రవారం విద్యార్ధుల మద్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాటాడుతూ.... భారతదేశంలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు అవసరమయ్యే ఎన్నో నీటి పారుదల ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన గొప్ప ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని కొనియాడారు. ఈకార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రి, ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా॥ లమిత్ బింధాజ్, ఎకాడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా॥ ఎవీవీ శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ జె రవీంద్రబాలు, డా॥ ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

**టీయూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి విరహత్ అలీ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :



ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల ఉదాసీనత వైఖరిని అవలంభిస్తున్నాయని తక్షణమే జర్నలిస్టుల అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని టీయుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి విరహత్ అలీ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో గల డిపిఆర్‌సీ భవనంలో టీయూడబ్ల్యూజె(ఐజెయూ)జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విరహత్ అలీ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనారోగ్యం భారీన పడి అనేక మంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఒక పక్క యాజమాన్యాలు పట్టించుకోపోవడం, ప్రభుత్వాలు జర్నలిస్టులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో చూపుతున్న నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులకు శాపంగా మారిందన్నారు. అనేక దశాబ్దాలుగా వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న వారికి కనీసం ఇండ్ల స్థలాల కూడా మంజూరు చేయలేదని ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు నివాసస్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో 19 రాష్ట్రాలు జర్నలిస్టులకు ఫించన్ సౌకర్యం కల్పిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఫించన్ సౌకర్యం కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేచ్‌యు అధ్యక్షులు శివశంకర్, నేషనల్ కౌన్సి ల్ సభ్యులు రవీంద్రశేషు, రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్, నర్వనేని వెంకట్రావ్, సామినేని కృష్ణమచారి, ఎస్‌కే ఖాదర్, ఖదీర్, జిల్లా కార్యదర్శి ఏనుగు వేంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు సీవిఆర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.